


# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 14-11-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 49 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## అల్పసంఖ్యాక వర్గాలకు

# సీఎం జగన్ ప్రాధాన్యత

### - ఎంపీ (రాజ్యసభ ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం : రాష్ట్రంలో అన్ని వర్గాలతో పాటు, అల్పసంఖ్యాక వర్గాలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఉత్తరాంధ్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జీ విజయసాయిరెడ్డి అన్నారు..

జివిఎంసి 31 వ వార్డుకు జరుగుతున్న ఉప ఎన్నికలో వైఎస్సార్ సిపి అభ్యర్థిగా బిపిన్ జైన్ కు సిటి కేటాయించినందుకు గాను మహారాణిపేట జైన మందిరం వద్ద ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజస్థాన్ సాంస్కృతిక మండలి, మార్వాడి, అగర్వాల్, ఉత్తరాదికి చెందిన వివిధ కమ్యూనిటిలకు చెందన ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి జైనుల ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలతో పాటు అల్పసంఖ్యాక వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇస్తుందని,అందులో భాగంగానే జైన్,సిక్కు కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.రాజస్థాన్, గుజరాత్, అలాగే ఉత్తరాది రాష్ట్రాలకు తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.అలాగే జైన్ కమ్యూనిటి ప్రజలు శాంతి కాముకులు అన్నారు. వీరు దేశంలో ఎక్కడికి వెళ్లిన స్థానిక ప్రజలతో మమేకమై కలిసి మెలసి ఉంటారని చెప్పారు. దేశ అర్థిక వ్యవస్థలో జైనులు, మార్వాడిలు కీలక పాత్ర పోషిస్తున్నారని విజయసాయిరెడ్డి వెల్లడించారు.. అలాగే రాజస్థాన్

తరువాయి 2లో..



# ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు అందుకున్న నీరజ్ చోప్రా, మిథాలీ





న్యూఢిల్లీ : భారత అత్యున్నత క్రీడాపురస్కారమైన ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును ఒలిపింక్స్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రా, మహిళా క్రికెటర్ మిథాలీరాజ్ ఖేల్‌రత్న అవార్డులను రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నుంచి అందుకున్నారు. ఈ నెల 2న కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ అవార్డులను ప్రకటించగా.. శనివారం రాష్ట్రపతి భవన్ దర్బార్ హాలులో అవార్డుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఏడాది 12 మందిని ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు వరించగా.. నీరజ్‌చోప్రా, మిథాలీరాజ్‌తో పాటు రవికుమార్ దహియా (రెజ్లర్), లవ్లీనా బోర్గోహైన్ (బాక్సింగ్), శ్రీజేశ్ పీఆర్ (హాకీ), అవని లేఖా (పారా షూటింగ్), సుమిత్ యాంటిల్ (పారా-అథ్లెటిక్స్), ప్రమోద్ భగత్ (పారా బ్యాడ్మింటన్), కృష్ణ నగార్ (పారా బ్యాడ్మింటన్), మనీష్ నర్వాల్ (పారా షూటింగ్), సునీల్ ఛెత్రి (ఫుట్‌బాల్), మన్‌ప్రీత్ సింగ్ (హాకీ) ఖేల్‌రత్న పురస్కారాన్ని రాష్ట్రపతి నుంచి అందుకున్నారు. వీరిలో షట్లర్ కృష్ణ నగార్ తల్లి ఆకస్మికంగా మృతి చెందడంతో కార్యక్రమానికి హాజరు కాలేదు.

**శిఖర్‌ధావన్‌కు అర్జున అవార్డు**

క్రికెటర్ శిఖర్ ధావన్‌తో పాటు 35 మంది అర్జున అవార్డులను అందుకున్నారు. ఇందులో అర్పిందర్ సింగ్, సిమ్రంజిత్ కౌర్, భవానీ దేవి, మోనికా, వందనా కటారియా, సందీప్ నర్వాల్, హిమాని ఉత్తమ్ పరబ్, అభిషేక్ వర్మ, అంకిత రైనా, దీపక్ పునియా, దిల్‌ప్రీత్ సింగ్, హర్మన్ ప్రీత్ సింగ్, రూపిందర్ పాల్ సింగ్, సురేందర్ కుమార్, అమిత్ రోహిదాస్, బీరేంద్ర లక్రా, సుమిత్, నీలకంఠ శర్మ, హర్దిక్ సింగ్, వివేక్ సాగర్ ప్రసాద్, గుర్జంత్ సింగ్, మన్దీప్ సింగ్, షంషేర్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ్, వరుణ్ కుమార్, సిమ్రంజీత్ సింగ్, యోగేష్ కథునియా, నిషాద్ కుమార్, ప్రవీణ్ కుమార్, సుహాష్ యతిరాజ్, సింగ్‌రాజ్ అధానా, భావినా పటేల్, హర్విందర్ సింగ్, శరద్ కుమార్ అర్జున అవార్డును అందుకున్నారు.

అలాగే లైఫ్‌టైమ్ కేటగిరిలో ద్రోణాచార్య అవార్డు టీపీ ఔసేఫ్, సర్కార్ తల్వార్, సర్పాల్ సింగ్, అషన్‌కుమార్, తపన్ కుమార్ పాణిగ్రాహి అందుకున్నారు. రెగ్యులర్ విభాగంలో ద్రోణాచార్య అవార్డును రాధాకృష్ణన్ నాయర్ పీ, సంధ్యా గురుంగ్, ప్రీతమ్ సివాచ్, జై ప్రకాష్ నౌటియల్, సుబ్రమణియన్ రామన్ అందుకున్నారు. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ కేటగిరిలో కేసీ లేఖ, అభిజీత్ కుంటే, దేవిందర్ సింగ్ గార్చా, వికాస్ కుమార్, సజ్జన్ సింగ్ ద్రోణాచార్య అవార్డులను రాష్ట్రపతి నుంచి అందుకున్నారు.



# తితిదేకు అరుదైన గుర్తింపు..

### వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానానికి అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలో ఏ ఇతర ఆలయంలో లేని విధంగా భక్తులకు సేవలందిస్తున్నందుకు గాను తితిదేకు ఇంగ్లాండ్‌కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ సర్టిఫికెట్ అందజేసింది. శనివారం తిరుమలలో తితిదే పాలకమండలి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి ఆ సంస్థ ప్రతినిధులు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భక్తులకు సేవలు, సదుపాయాలు అందిస్తోందన్నారు. సాధారణ రోజుల్లో తిరుమలలో

తరువాయి 2లో..

# మహారాష్ట్రలో ఎదురు కాల్పులు

### 26 మంది మావోయిస్టులు మృతి



గడ్చిరోలి: మహారాష్ట్ర గడ్చిరోలిలోని అటవీ ప్రాంతం మావోయిస్టులు, జవాన్లకు మధ్య జరిగిన ఎదురు కాల్పులతో మరోసారి దద్దరిల్లింది. జవాన్లు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో భారీగా ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ రోజు ఉదయం నుంచి జరిగిన ఎదురుకాల్పుల్లో ఇప్పటి వరకు 26 మంది మావోలు మృతిచెందినట్లు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు కూడా గాయపడినట్లు గడ్చిరోలి జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దులోని

# ఎవరికి టీకాలు ఇస్తున్నామన్నది కూడా చాలా ముఖ్యం...




జెనీవా: కరోనా వ్యాప్తిని అరికట్టే టీకాలు దాదాపు అన్ని దేశాల్లో అందుబాటులోకి వచ్చినప్పటికీ పలు కారణాల వల్ల ఇంకా కొన్ని దేశాల్లో వ్యాక్సినేషన్ నెమ్మదిగా సాగుతోంది. అయితే కొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో మాత్రం రెండు డోసుల పూర్తయిన వారికి బూస్టర్ డోసులు కూడా ఇస్తున్నారు. దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానోమ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీన్ని వెంటనే

తరువాయి 2లో..




# గ్రామపంచాయతీ ఆకస్మిక ఎన్నికలకు పూర్తి సన్నద్ధం

### జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున



విశాఖపట్నం : జిల్లాలో 6 సర్పంచ్ పదవులకు, 71 వార్డు సభ్యులకు ఈ నెల 14వ తేదీన నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు తెలిపారు. భీమునిపట్నం మండలం రేఖవానిపాలెం గ్రామపంచాయతీ పూర్తి పాలకవర్గ ఎన్నికలకు (ఒక సర్పంచ్ మరియు 10 వార్డు సభ్యులు)మరో 5 పంచాయితీల్లో సర్పంచ్ పదవులకు, ఈ ఎన్నికలు జరిగేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడమైనది. ? కే.కోటపాడు మండలం అర్థి, నక్కపల్లి మండలం ఉప్మాక సర్పంచుల పదవులకు, వివిధ పంచాయతీలలో 36 వార్డు సభ్యుల పదవులకు సింగల్ నామినేషన్లు మాత్రమే దాఖలు కాబడినందున, ఆయా పదవులకు ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ప్రకటించడమైనది. అదే విధముగా 23 వార్డు సభ్యుల పదవులకు ఏవిధమైన నామినేషన్లు దాఖలు కాబడియుండలేదు.? భీమునిపట్నం మండలం రేఖవానిపాలెం సర్పంచ్, 8 వార్డులకు, పెదబయలు మండలం గిన్నెలకోట, ముంచింగుపుట్టు మండలం జర్రెల , కొయ్యూరు మండలం బాలారం సర్పంచు పదవులతో పాటు, చీడికాడ మండలం చీడిపల్లిలో 3వ వార్డు, నర్సీపట్నం మండలం అమలాపురంలో 5వ వార్డు, నాతవరం మండలం పి.కె. గూడెం 6వ వార్డు మాకవరపాలెం మండలం మాకవరపాలెం లో 6వ వార్డు జిల్లా మొత్తం మీద 4 సర్పంచు, 12 వార్డు సభ్యులపదవులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది. ? 21 పోలింగ్ స్టేషన్లలో 14వ తేదీ ఉ.గం. 7.00 నుండి మధ్యాహ్నాం 1.00 గంట వరకు ఎన్నికలు నిర్వహించబడతాయి. మధ్యాహ్నాం 2.00 గంటల నుండి ఓట్ల లెక్కింపు నిర్వహించబడి, ఎన్నికల ఫలితాలు ప్రకటించబడతాయి. ? ఎన్నికల ఫలితాల అనంతరం రేఖవానిపాలెం ఉప సర్పంచు పదవికి పరోక్ష పద్ధతిలో ఎన్నిక నిర్వహించబడుతుంది. ? పై ఎన్నికల నిర్వహణ 8 మండలములలో, 8 గ్రామపంచాయతీలలో 8 మంది ఆర్వోల పర్యవేక్షణలో 25 మంది పి.వోలు 52 మంది ఓపివోలతో నిర్వహించబడుతుంది. అన్ని పంచాయితీలను సమస్యాత్మక ప్రాంతాలుగా పరిగణించి వీడియోగ్రఫి ఏర్పాటు చేయడమైనది. ఇప్పటికే మొత్తం ఎన్నికల సిబ్బంది, పోలింగ్, కౌంటింగ్ మెటీరియల్ తో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. 21 బ్యాలట్ బాక్సులు, 16 వాహనములు వినియోగిస్తున్నారు.

? ఎన్నికలు నిర్వహించే గ్రామపంచాయతీల పరిధిలో 14వ తేదిన స్థానిక సెలవు దినముగా ప్రకటించారు. పోలింగ్ కు 44 గంటలకు ముందుగా ఆయా పంచాయతీల్లో గల అన్ని మద్యపాన దుకాణాలను మూసివేయుట జరుగుతుంది. ? అదేవిధముగా పెదబయలు మండలం, గిన్నెలకోట గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్లు భద్రతా కారణముల కొరవంగి గ్రామము నందు ఏర్పాటు చేయడం వల్ల ఓటర్ల సౌకర్యం దృష్ట్యా, ఓటర్ల తరలింపు నిమిత్తం - వాహనములు ఏర్పాటు చేయడం జరిగింది పంచాయతీ ఎన్నికలు ప్రశాంతముగా నిర్వహించుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఓటు హక్కు వినియోగించుకొన వలసినదిగా కోరడమైనది.

# ఆపరేషన్ పరివర్తన లో భాగంగా గంజాయి పంటలు ధ్వంసం



విశాఖపట్నం : జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో "ఆపరేషన్ పరివర్తన" కార్యక్రమంలో భాగంగా జీకే వీధి మండలం రింతాడ పంచాయతీ , కోరాపల్లి గ్రామంలో జీకేవీధి సిఐ జి అశోక్ కుమార్, ఎస్.ఐ షేక్ షమీర్ అవగాహన కార్యక్రమం మేరకు గ్రామస్తులు, యువకులు సుమారు 30 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 08 ఎకరాల్లో ఉన్న గంజాయి తోటను ధ్వంసం చేయడం జరిగింది, అదేవిధంగా ఇకనుంచి గంజాయి సాగు గ్రామంలో చేయమని సంప్రదాయ పంటలు పండించు కొని బ్రతుకుతామని గ్రామస్తులు యువకులు తీర్మానించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులను పోలీసు వారు అభినందించి వాలీబాల్ కిట్లు కొరకు నగదు పారితోషికంగా ఇవ్వడం జరిగింది.

చింతపల్లి మండలం, లోతుగెడ్డ పంచాయతీ లో మేడేరు గ్రామం వద్ద 5 ఎకరాల గంజాయి తోటను గిరిజనులు స్వచ్ఛందంగా ధ్వంసం చేయగా, మేడూరు గ్రామంలో 10 ఎకరాలు, కుడుముసారి పంచాయతీ పరిధి, కోటగున్నాలలో 30 ఎకరాలు మరియు జి.మాడుగుల మండలం, భీరం పంచాయతి, వి.కొడాపల్లి దరిలో 58 ఎకరాల గంజాయి తోటను ఎస్.ఈ.బి, జి.మాడుగుల ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులతో ధ్వసం చేసారు.

విశాఖపట్నం జిల్లాలో మొత్తం 111 ఎకరాలలో ఉన్న గంజాయి పంటను జిల్లా ఎస్.ఈ.బి, పోలీసులు శనివారం ధ్వంసం చేసారు.

# సమాజానికి మార్గదర్శనం చేసేది గురువులే!

## - పిల్లల అభివృద్ధికి ఉపాధ్యాయులే శ్రద్ధ వహిస్తారు
## - ఈదా అంతర్జాతీయ ఫౌండేషన్ చైర్మన్ శ్యామ్యూల్ రెడ్డి









శ్రీకాకుళం : పిల్లల జీవితాలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల కంటే గురువుల పాత్ర మరింత కీలకమని స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (ఎస్ఈఐఎఫ్) చైర్మన్ శ్యామ్యూల్ రెడ్డి పేర్కొన్నారు. పిల్లలతో ప్రత్యేకమైన సంబంధమేమీ లేకపోయినా వారి ఉన్నతి గురించి ఉపాధ్యాయుడు మాత్రమే ఆలోచిస్తారని ఆయన అన్నారు. శనివారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఎస్ఈఐఎఫ్ ఆధ్వర్యంలో.. పిల్లల మానసిక పెరుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర (ట్రెండ్) ఇతివృత్తంతో జిల్లాలోని ఉపాధ్యాయులకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన జిల్లా డీఈవో శ్రీమతి పగడాలమ్మ, సంస్థ చైర్మన్ శ్యామ్యూల్ రెడ్డితోపాటు వివిధ పాఠశాలల అధ్యాపకులు, వివిధ రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్యామ్యూల్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో అందరికంటే ఎక్కువ గౌరవ ఉపాధ్యాయులకే ఉంటుందని.. విద్యార్థుల మానసిక వికాసంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. దేశ ప్రధానమంత్రి అయినా ఉపాధ్యాయుడి పాఠాలు నేర్చుకుంటారని ఆయన గుర్తుచేవారు. సేవా కార్యక్రమాలకు గానూ గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సమయంలోనూ.. తనను ఉన్నతంగా తీర్చిదిద్దిన గురువులే గుర్తొచ్చారని ఆయన పేర్కొనవారు. వారు నేర్పిన పాఠాలు, విద్యాబుద్ధులే తనను ఈ స్థాయికి తీసుకొచ్చాయన్నారు.

ఈ సంస్థ ఏర్పాటుకు గల కారణాలను శ్యామ్యూల్ రెడ్డి వివరిస్తూ.. 'అనుకోని పరిస్థితుల్లో మా ఇంట్లో జరిగిన ఘటన ఎంతో వేదన మిగిల్చింది. మేము బాధపడినట్లుగా ఏ తల్లిదండ్రి కూడా ఆవేదన చెందకుండా ఉండాలనే ఆశయంతోనే ఫౌండేషన్ ప్రారంభించాం' అని ఆయన పేర్కొన్నారు. పిల్లల్లో బలవన్మరణాలను నివారించాలని సంకల్పించుకుని ఆ ఉద్దేశ్యంతోనే ముందుకెళ్తున్నామన్నారాయన. గుంటూరులో 25 కోట్ల రూపాయలతో బలవన్మరణాల నివారణకు సైకలాజికల్ & కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. పిల్లల్లో సానకూల దృక్పథాన్ని నెలకొల్పడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అందుకే ఉపాధ్యాయుల కోసం ఈ కార్యక్రమాన్న ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఈవో శ్రీమతి పగడాలమ్మ మాట్లాడుతూ.. కూతురుని పోగొట్టుకున్న తండ్రి ఆవేదన ఎలా ఉంటుందో ఈ రోజు చూశానన్నారు. తన కూతురు పోయిన ఆవేదనలోనూ.. ఇతర తల్లిదండ్రులు తనలా బాధపడకూడదనే సత్సంకల్పంతో శామ్యూల్ రెడ్డి గారు సంస్థను ప్రారంభించిన విద్యార్థులు, వారికి మార్గదర్శనం చేసే ఉపాధ్యాయుల్లో చైతన్యం తీసుకొచ్చేదిశగా ఆలోచించడం గొప్ప విషయమన్నారు.

విద్యార్థులు తీవ్ర నిర్ణయాల వరకు వెళ్లకుండా చూసే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పై ఉందని.. ఆ బాధ్యతను గుర్తు చేస్తున్న స్పందన ఫౌండేషన్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల కోసం కోసం తల్లిదండ్రులు రోజు ఎంతో కొంత సమయం కేటాయించాలని, పిల్లలకు సమయం, డబ్బు విలువ తెలియజేయాలని శ్రీమతి పగుడాలమ్మ సూచించారు. బలవన్మరణాల నివారణ కోసం ప్రపంచ ఆత్మహత్య ల నివారణ దినం సందర్భంగా స్పందన ఈదా ఫౌండేషన్ 14 కేంద్రాల్లో ఏక కాలంలో అవగాహన సదస్సులు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఆమె పేర్కొన్నారు.

# ఇండియా బుక్ అఫ్ రికార్డులో మెరిసిన మధురవాడ బుడతడు



మధురవాడ: పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది సరిగ్గా ఇలానే రెండేళ్లకే ఓ బుడతడు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి ప్రతిభ కనబరిచాడు, తరం ఏదైనా అనుకున్నది సాధించాలనే తపన పట్టుదల ఉంటే విజయం తథ్యమని ఓ తల్లి నిరూపించి పలువురి ప్రశంసలు అందుకుంది. పలక పట్టుకొని బడికి వెళ్లే వయస్సులోనే రికార్డులు పట్టికెళుతూ అందరిని అబ్బురపరిచాడు, బుడతడకు జన్మనిచ్చిన తల్లి అమితాప్రియ పేరు పెట్టినప్పుడు ఆ బుడతడని జ్ఞానఖనిగా చేయాలనుకుంది అందుకే జ్ఞానదేవ్ అనే పేరు పెట్టింది అందుకు నాందిగా 14 నెలలు వయస్సు నుండే శిక్షణ ప్రారంభించి ఆ బాలుడు రొండో ఏటా ఈ పోటీలో పాల్గొని బుడి బుడి అడుగులతో విజయం వైపు అడుగులు వేసి రికార్డులు సాధించింది. పూర్తి వివరాల్లోకి వెళితే మహా విశాఖ 5 వార్డ్ పరిధి శివశక్తినగర్ కు చెందిన అమితప్రియ తన కుమారుడు జ్ఞానదేవ్(2)కు14 నెలల నుండి 2సం వరకు తన శిక్షణ ద్వారా తర్ఫీదుఇచ్చి వియత్నందేశం లో జరిగిన ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం సంపాదించాడు. సుమారు అన్ని రాష్ట్రాల నుండి 150మంది ఆన్లైన్ ద్వారా 6రౌండ్లలో జరిగిన కార్యక్రమంలో జ్ఞానదేవ్ ఈ పోటీల్లో పాల్గొని జాతీయ చిహ్నాలు గుర్తింపు,ఆరు జాతీయ గుర్తులు,13సముద్ర జీవరాశులు, 21మ్యూజికల్ ఇంస్ట్రుమెంట్స్,13రకాల పండ్లు,10 చారిత్రాత్మక స్థలాలు,10 స్టేషనరీ వస్తువులు,10కంప్యూటర్ విడిభాగాలు,ఐదు ప్రార్థనా స్థలాలు,పది రకాల క్రీడా బంతులు,8 ఇండియన్ సి.ఇ.లు,6మతాలు, ఎనిమిది రకాల నీటిమొక్కమూలాలు,9 మంచి అలవాట్లు గుర్తించాడు, మరియు 15 రకాల చర్యలను నటన ద్వారా చూపించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు సంపాదించాడు. దీనిపై జ్ఞానదేవ్ పై మధురవాడ పరిసర ప్రాంతా ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రిస్టియన్స్ అంతా ఒకే కుటుంబం

### ఏపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బి.జాన్‌వెస్లీ



తెలంగాణ: మెదక్ జిల్లాలో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా గోదావరి కృష్ణ డయాసిస్ వారి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం లో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్. బొల్లవరపు జాన్ వెస్లీ కుటుంబ సమేతంగా ఫాల్గున్నారు. డయాసిస్ సభ్యులు జాన్ వెస్లీ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అని తేడా లేకుండా క్రైస్తవ సోదరులు కలసి ఇక్కడ కి నన్ను శుభపరిణామం. ఈ చర్చ్ గొప్పతనం కోసం మాట్లాడుకోవాలి ఆసియా లో ని అతి పెద్ద చర్చ్ కావడం ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ చర్చ్ ఆధ్యాత్మిక మార్గంలో నిర్మాణం తండ్రి కుమార పరిశుద్ధ ఆత్మ పేరుతో నిర్మించడం జరిగింది. తరువాత మోసే ద్వారా దేవుడు పాలికించిన 10 అజ్ఞల ద్వారా చర్చ్ మధ్య భాగంలో నిర్మాణం జరిగింది . పులి పీఠం దగ్గర యేసు క్రీస్తు మాట్లాడిన 7మాటల ద్వారా మేట్లు నిర్మాణం జరిగింది. బ్రిటిష్ వారు 1914 నిర్మాణం ప్రారంభించి 1924 లో పూర్తి చేశారు. 1000 ఎకరాల స్థలం లో 300 ఎకరాలు చర్చ్ కోసం 700 ఎకరాలు విద్యాసంస్థలు కి మొదలగు వాటికి వినియోగస్తున్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు కలసి ఉన్నారు అని చెప్పటానికి నిదర్శనం ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ కి నన్ను ఆహ్వానించడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీ ఎస్ ఐ పీఠాధిపతి బిషప్ ఆంద్రస్, బిషప్ రాజశేఖర్,బిషప్ డేవిడ్,మరియు బిషాప్స్ పాస్టర్స్ ఫాల్గున్నారు.

## 15వ తేదీన జరిగే జివిఎంసి ఉప ఎన్నికలలో స్థానిక ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

విశాఖపట్నం : ఈ నెల 15వ తేదీన జరిగే మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఉపఎన్నికల సందర్భంగా

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 31, 61వ వార్డులలో నివసిస్తున్న స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఓటు హక్కును వినియోగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించడమైనదని, కావున...

ఈ అవకాశాన్ని ఎన్నికలు జరిగే వార్డులలో నివసిస్తున్న ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

## అల్పసంఖ్యాక వర్గాలకు సీఎం జగన్ ప్రాధాన్యత

సాంస్కృతిక మండలి ప్రతినిధి మహేంద్ర జైన్ మాట్లాడుతూ

రాష్ట్రలో వైఎస్ఆర్ సిపి మొదటి సారి తమకు రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు.ఉత్తరాదికి చెందిన వ్యక్తికి సిటు వచ్చేల కృషి చేసిన విజయసాయిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.మా కమ్యూనిటీకి చెందిన వ్యక్తిని గెలుపించుకుంటామని వారు స్పష్టం చేశారు.భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్ సిపికి అండగా నిలబడతమని మహేంద్ర జైన్ స్పష్టం చేశారు అలాగే 31 వ వార్డు వైఎస్ఆర్ సిపి అభ్యర్థి బిపిన్ జైన్ మాట్లాడుతూ నాకు పోటే చేసే అవకాశం వ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు. మన కమ్యూనిటీకి పోటి చేసే అవకాశం వచ్చిందని గెలిపించుకొనే బాధ్యత మీ అందరిపైన ఉందని చెప్పారు..ఈ ఆత్మీయ సమవేశంలో రాజస్థాన్,గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరాదికి చెందిన వివిధ కమ్యూనిటీలకు చెందిన ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.అలాగే ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేశ్ కుమార్, అదీప్ రాజ్, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు,ఎమ్మెల్సి వరుదు కళ్యాణి,మాజీ ఎమ్మెల్యే రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# తితిదేకు అరుదైన గుర్తింపు..

60 నుంచి 70వేల మంది భక్తులకు చిన్న పాటి అసౌకర్యం కూడా లేకుండా సంతృప్తికరమైన దర్శనం చేయిస్తున్నామన్నారు. క్యూలైన్ల నిర్వహణ శాస్త్రీయ పద్ధతిలో జరుగుతోందని సుబ్బారెడ్డి చెప్పారు. రోజుకు 3.5లక్షల లడ్డూలు ఆరోగ్యకరమైన వాతావరణంలో తయారు చేస్తున్నట్టు వివరించారు.

## మహారాష్ట్రలో ఎదురు కాల్పులు

గడ్చిరోలి జిల్లా గ్యారపట్టి అటవి ప్రాంతంలో జవాన్లు ఈ ఉదయం కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు తారసపడ్డారు. జవాన్లు, మావోయిస్టులు పరస్పరం ఎదురుకాల్పులు జరిపారు. కాల్పుల అనంతరం ఘటనా స్థలిలో 26 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన భీమా కోరేగావ్ అల్లర్ల కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మావోయిస్టు నేత మిలింద్ తెల్‌తుంబ్డే కూడా ఈ కాల్పుల్లో మరణించినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఎల్గార్ పరిషత్-భీమా కోరెగావ్ అల్లర్ల కేసులో పుణే పోలీసులు.. తెల్‌తుంబ్డేను వాంటెడ్ నిందితుల జాబితాలో చేర్చారు.

**ఇద్దరు పౌరుల కాల్చివేత**

మధ్యప్రదేశ్?లోని బాలాఘాట్ జిల్లాలో మావోయిస్టులు ఇద్దరు గ్రామస్థులను కాల్చి చంపారు. బాధితులు పోలీస్ ఇన్‌ఫార్మర్లనే అనుమానంతోనే మావోయిస్టులు వారిని హత్య చేసినట్లు తెలుస్తోంది. బైహర్ పోలీస్?స్టేషన్?పరిధిలోని మాలిఖేడి గ్రామంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరిగింది. మృతులను సంతోశ్?(40), జగదీష్? యాదవ్?గా (45) గుర్తించారు. గ్రామస్థులు పోలీసు ఇన్‌ఫార్మర్లుగా పనిచేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తూ ఘటనా స్థలంలో మావోయిస్టులు కరపత్రాలు వదిలివెళ్లారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

# ఎవరికి టీకాలు ఇస్తున్నామన్నది కూడా చాలా ముఖ్యం...

ఆపాలని అన్నారు.

"ప్రతి రోజూ.. పేద దేశాల్లో ప్రైమరీ డోసుల పంపిణీ కంటే ఆరు రెట్లు ఎక్కువగా బూస్టర్ డోసుల పంపిణీ జరుగుతోంది. ఓవైపు తక్కువ ఆదాయం ఉన్న దేశాలు టీకాల కోసం ఎదురుచూస్తుంటే.. అధిక వ్యాక్సినేషన్ రేటు ఉన్న దేశాలు డోసుల నిల్వలను పెంచుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఆరోగ్య కార్యకర్తలు, వృద్ధులు, వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉన్నవారు ఇంకా వారి తొలి డోసు కోసం ఎదురుచూస్తునే ఉన్నారు. వారిని వదిలిపెట్టి ఆరోగ్యంగా ఉన్నవారికి బూస్టర్ డోసులు పంపిణీ చేయడం, పిల్లలకు టీకా వేయడంలో అర్థం లేదు. బూస్టర్ డోసు పంపిణీని వెంటనే ఆపాలి. ఎంతమందికి వ్యాక్సిన్ వేస్తున్నామన్నది మాత్రమే కాదు.. ఎవరికి టీకాలు ఇస్తున్నామన్నది కూడా చాలా ముఖ్యం" అని టెడ్రోస్ తెలిపారు.

కొవాక్స్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 144 పేద దేశాలకు దాదాపు 500 మిలియన్ల వ్యాక్సిన్లను అందించినట్లు టెడ్రోస్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ ఏడాది చివరి నాటికి ప్రపంచ జనాభాలో 40శాతం మందికి టీకాలు అందించాలని డబ్ల్యూహెచ్ఓ లక్ష్యంగా పెట్టుకుందని, ఇందుకోసం అదనంగా మరో 550 మిలియన్ల డోసులు అవసరమని తెలిపారు.

తక్కువ వ్యాక్సినేషన్ రేటు ఉన్న తూర్పు యూరప్ దేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో టెడ్రోస్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఐరోపాలో గత కొంతకాలంగా కరోనా మళ్లీ విజృంభిస్తోన్న విషయం తెలిసిందే. అక్కడ గతవారం ఏకంగా 20లక్షలకు పైగా కొత్త కేసులు వెలుగుచూడగా.. 27వేల మంది వరకు మరణించారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు స్వాగతం పలికిన సీఎం జగన్



తిరుపతి: 3 రోజుల పర్యటన నిమిత్తం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రత్యేక విమానంలో రేణిగుంట చేరుకున్నారు. రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న అమిత్ షాకు ఏపీ సీఎం జగన్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కాసేపట్లో అమిత్ షాతో కలిసి సీఎం జగన్ తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. అనంతరం అమిత్ షా.. తిరుపతిలోని తాజ్ హెూటల్‌కు చేరుకుని రాత్రి అక్కడ బస చేస్తారు. రేపు ఉదయం భారత వైమానిక దళ హెలికాప్టర్ లో బయల్దేరి నెల్లూరు జిల్లా వెంకటాచలానికి చేరుకుంటారు. అక్షర విద్యాలయ, స్వర్ణ భారతి ట్రస్టు, ముప్పవరపు ఫౌండేషన్‌లకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సోమ నైపుణ్యాభివృద్ధి కేంద్రం, గ్రామీణ స్వయం సాధికార శిక్షణ సంస్థను సందర్శిస్తారు. మధ్యాహ్నం స్వర్ణ భారతి ట్రస్టు 20వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. తిరిగి మధ్యాహ్నం 2.40 గంటలకు తిరుపతిలోని తాజ్ హెూటల్‌కు చేరుకుంటారు. అదే హెూటల్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి జరిగే సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటారు. ఆ భేటీ ముగిశాక ఆదివారం రాత్రి తాజ్ హెూటల్‌లోనే బస చేస్తారు. సోమవారం ఉదయం వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతి విమానాశ్రయం నుంచి బయల్దేరి సాయంత్రం 5.40కు దిల్లీ చేరుకుంటారు.

# ఘనంగా దుర్గమాంబ అమ్మవారి అలయం ప్రారంభం

### ముఖ్యఅతిథిగా అన్నంరెడ్డి అధీప్‌రాజ్ హాజరు



పరవాడ : పరవాడ మండలం భరణికం పంచాయతీ కట్టవానిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమాంబ అమ్మవారి ఆలయాన్ని పెందుర్తి శాసన సభ్యులు అన్నం రెడ్డి అధీప్‌రాజ్ చేతులు మీదగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు భరణి కం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్ ఆధ్వర్యంలో వీరికి సాదర స్వాగతం పలికారు,అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ ను, ఎంపిపి పైల వెంకటపద్మ లక్ష్మి శ్రీనువాస్ ను ఆలయకమిటీ సభ్యులు దుశాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎం.పి.పి పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, పరవాడ వైస్ ఎం.పి.పి బంధం నాగేశ్వరరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు,భరణికం ఉప సర్పంచ్ వడిశల కనకరాజు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు,పరవాడ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి సీతారామయ్య,వాడచీపురుపల్లి ఎంపిటిసి సభ్యులు బూస అప్పలరాజు, పెదముసిడివాడ ఎంపీటీసీ అభ్యర్థి నందవరపు శ్రీను, తిక్కవానిపాలెం ఎంపీటీసీ సురాడ బంగారు రాజు, నాయుడు పాలెం ఎంపీటీసీ అభ్యర్థి బండారు కృష్ణబాబు, కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, గొర్లివానిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, వాడ చీపురుపల్లి కన్వీనర్ కూంద్రపు తాతాజి, పెందుర్తి అగ్రిగోల్డ్ బాసట కమిటీ చైర్మన్ పైల హరీష్, కలవలపల్లి సత్య నారా యణ, కట్టవాన్ని పాలెం ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇఎంఎంఎ విశాఖ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌కు అభినందనసభ



భీమునిపట్నం : ఎలక్ట్రానిక్ మీడియా మేనేజ్మెంట్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా సాక్ష్యం టెలి విజన్ ఎం.డి మొకర శ్రీనివాస రావు ఎంపికయిన సందర్భంగా ఆయనను ఎపి గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, అధికారులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రెస్ అంటే అనుక్షణం ఉత్కంఠ తో పనిచేయడమనీ చెప్పారు. ఎక్కడ ఏసంఘటన జరుగుతుందో అనీ నిరంతరం ఎదురుచూసే వృత్తి అనీ అలాంటి వృత్తి కి న్యాయం చేసే విధంగా శ్రీను పనిచేయడం అసోసియేషన్ గుర్తించి ఆయనకు ఈ పదవి ఇవ్వడం సంతోషకరమనీ తెలిపారు. మొకర శ్రీనివాస్ మాట్లాడుతూ...

ఇఎంఎంఎ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం నిజంగా సంతోషంగా ఉందని చెప్పారు. తనకు దక్కిన ఈ గౌరవం, గుర్తింపు వలన సంతోషంతో పాటు తనపై మరిన్ని భాధ్యతలు పెరిగాయని వాటిని సక్రమంగా నిర్వర్తించి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు ఇక్కడ నాకు సన్మానం చేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో భీమిలి, పద్మనాభం ఎంపిపిలు వాసురాజు, రాంబాబు, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, ఎమ్డీఓ వెంకట రమణ, డా.సిద్దార్థ్, డా.శైలష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు, వేటనరీ డాక్టర్ వెంకట రమణ, లాయర్ లు ఎం సునీల్, ,సుధాకర్, ఇతర అధికారులు, వైకాపా నాయకులు మైలపల్లి .షణ్ముఖరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయు కులు కాసరపు. నాగరాజు , కొక్కిరి అప్పన, వంశీ, సాక్ష్యం టెలివిజన్ సిబ్బంది అడిదం.సన్యాసి రాజు, భీమిలి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన బాలలకు ఆసరా ఛారిటబుల్ సొసైటీ చిల్డ్రన్స్ డే సహకారం




విశాఖపట్నం : గిరిజన ప్రాంతములో గిరి బాల నేస్తము ద్వారా బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలకు 40 గ్రామాలకు ఆసరా చారిటబుల్ సొసైటీ సర్టిఫికెట్లు పాల్గొన్న వారికి మరియు గెలిచిన వారికి ప్రైజులు అందజేసింది. ఆసరా ఈ.సి మెంబరు జె.సి. చంద్రమౌళి ఈ రోజు గిరిబాల నేస్తం కమిటీ కి అందజేశారు. ఆసరా ప్రెసిడెంట్ సి. సునీత గారికి, కమిటీ సభ్యులకి వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ధన్యవాదాలు తెలియనేసింది. అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉన్న గిరిజన బాలల కోసం సహకారాన్ని అందించడం ద్వారా ఆ బాలల్లో విజ్ఞానం, చైతన్యము పెంపొందించడానికి ఈ రకమైన సహకారం ఎంతో ఉపయోగ పడుతుంది.

ఈ కార్యక్రమంలో దాసు, భవాని, రాజేశ్వరి, రాజు, పోలేశ్వర రావు పాల్గొన్నారు. విశాఖ ఏజెన్సీలో అరకు, హుకుంపేట, పెద బయలు, అనంతగిరి, పాడేరు మండలాల్లో ఈ పోటీలు నిర్వహించారు.

# విద్యార్థులకు చర్మవ్యాధులు రాకుండా ప్రత్యేక చర్యలు


విద్యార్థులకు వేప, పసుపు పేస్ట్‌ను రాయిస్తున్న దృశ్యం

కొయ్యూరు : ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు చర్మ వ్యాధులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని డౌనూరు గిరి జన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల వార్డెన్ మల్లేష్ పేర్కొన్నారు. శని వారం సెలవు రోజు కావడంతో విద్యార్థులకు దురదలు, తామర, గజ్జి రాకుండా వేప, పసుపు, సాల్ట్ కలిపి పేస్ట్‌గా తయారు చేసి పిల్లలకు రాయించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లా డుతూ పిల్లలకు ఎటువంటి దురద, గజ్జి వంటి చర్మ వ్యాధులు రాకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థులు శారీరక శుభ్రత కలిగి ఉండాలన్నారు. ఇప్పటికే విద్యార్థుల శారీర దారుఢ్యానికి ఉపయోగపడేలా ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.

# కిటుముల పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా

### పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మీ




పాడేరు : కిటుముల సర్పంచ్ రమణమ్మను పార్టీలో చేర్చుకున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చింతపల్లి కిటుముల పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మీ అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వ పనితీరుకు ఆకర్షించబడి పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్న కిటుముల పంచాయతీ సర్పంచ్ గేమ్మెల రమణమ్మ ను ఆహ్వానిస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వైకాపా నాయకుడు సుర్ల లోవరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ సర్పంచి రమణమ్మ, వార్డు సభ్యులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైకాపా పార్టీ జెండా మనందరికీ అండ అన్నారు. ఎంచుకున్న పార్టీ జెండాకు, ఆ పార్టీ తీసుకునే నిర్ణయాలకు, విలువలకు కట్టుబడి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మన్య ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అందిస్తున్న పథకాలకు ఆకర్షితులై సర్పంచ్ రమణమ్మ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గిరిజన పక్షపాతిగా ఉన్న వైకాపా ప్రభుత్వం మన్యం ప్రాంతంలో తరతరాలుగా పేరుకుపోయిన ఎన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఇందులో భాగంగానే పాడేరులో 500 కోట్ల రూపాయల వ్యయంతో మెడికల్ కాలేజీ, చింతపల్లి లో 100 పడకల ఆసుపత్రి తో పాటు గర్భిణీల వసతిగృహాన్ని ఏర్పాటు చేయడం ఈ ప్రాంతీయులు పట్ల జగనన్నకు ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు నర్సింగరావు, జడ్పిటిసి సభ్యుడు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత, వైకాపా మండల అధ్యక్షుడు రవి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ మీరా, పలు పంచాయతీల సర్పంచ్లు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, వైకాపా నాయకులు, అంగన్వాడీలు, పంచాయతీలోని ప్రజలు పాల్గొన్నారు.

# బాలల హక్కులకు భంగం వాటిల్లకూడదు

### - ఛైర్ పర్సన్ ఆదిలక్ష్మి

### దుర్గా శాంతినికేతన్ కిడ్స్ క్యాంప్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నర్సీపట్నం : బాలల హక్కులు పరిరక్షించడమే ప్రభుత్వ ధ్యేయమని నర్సీపట్నం మున్సిపల్ ఛైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. శనివారం శారదా నగర్ లోని 16 వ వార్డు లో శాంతినికేతన్ కిడ్స్ క్యాంపస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు లోని ఆట పాటల్లోనూ గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల హక్కులకు భంగం కలిగించడం ప్రధాన ప్రమాదకరం అన్నారు.

పాఠశాలల్లో గాని, ఆలయాల్లో గాని, ఆట స్థలాల్లో గాని బాలల హక్కులకు భంగం కలిగించవద్దని కోరారు. వారి హక్కులను పరిరక్షించడమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ పేరుతో అనేక సంఘాలు సేవలందిస్తున్నాయి. బాలల హక్కులకు ఎటువంటి ఆటంకం కలిగినా సహించేది లేదన్నారు. నర్సీపట్నం మండలంలో సుమారు 15 వేల మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదివేల మంది విద్యనభ్యసిస్తున్నారన్నారు. కాబట్టి తల్లిదండ్రులు విద్యాసంస్థలు ఆలయాలు నడిపించే వారికి గుర్తుంచుకోవలసిన ప్రధాన విషయం పిల్లల హక్కులకు భంగం కలిగించవద్దని కోరుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జె.శిరిషారాణి, రిటైర్డ్ హెచ్ ఎం సీహెచ్ బి.సత్యనారాయణ మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

# జివిఎంసి షాపులు, కళ్యాణ మండపాలు, మార్కెట్లన్నింటిని బహిరంగ వేలం వేయండి

**మహారాజశ్రీ జీవీఎంసీ కమిషనర్‌కి మెయిల్ ద్వారా సీపీఐ విజ్ఞప్తి**

**బకాయిలు చెల్లించకుండా కొనసాగుతున్న వాటిపై తక్షణమే చర్యలు తీసుకోండి!**

**ప్రతి మూడు సం॥కొక సారి వేలం వేసే పద్ధతిని అమలు చేయాలి**

**షాపుల లీజుల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి!**

**కమిటీని వెంటనే సమావేశపర్చి నిజానిజాలు నిగ్గు తేల్చాలి**

విశాఖపట్నం : జివిఎంసికి చెందిన వివిధ వాణిజ్య స్థిరాస్తుల గుత్తల ద్వారా వచ్చు ఆదాయములో భారీగా జివిఎంసికి నష్టం జరుగుతుందని, ప్రతి మూడేళ్ళ కొకసారి వేలం పాట ద్వారా షాపులు, మార్కెట్‌లు, కళ్యాణమండపాలు వేలం వెయ్యాల్సి ఉండగా ఈ నిబంధనను తుంగలో తొక్కి అతి తక్కువ అద్దెతో సంవత్సరాల తరబడి కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ చర్యలకు కొంతమంది అధికారులు, ఉద్యోగులు సహకరిస్తున్నారు. దీనివల్ల జివిఎంసి ఏడాదికి సుమారు 25కోట్లు నష్టపోతున్నది. షాపుల లీజులు, సబ్‌లీజ్‌లు, కళ్యాణమండపాలు, మార్కెట్లు మీద అధ్యయనం చేసి రిపోర్టు ఇవ్వమని జివిఎంసి 9.9.21న ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ తాళాలువేసిన 113 షాపులపై 17-9-21న మధ్యంతర నివేదిక ఇచ్చింది. జివిఎంసి నిర్ణయించిన బకాయిలు చెల్లించటంతో పాటు లీజు కాలం పూర్తయిన వెంటనే ఆ షాపులను వేలం వేయ్యాలనే నిబంధనలను ఆమోదించిన వారి షాపులు తెరుచుకొనుటకు అనుమతి ఇవ్వాలని కమిటీ తెలియజేసింది. ఇందుకు 15రోజులు మాత్రమే గడువు ఇవ్వడమైనది.

54మంది మాత్రమే దీనిని ఆమోదించి బకాయిచెల్లించారని అధికారులు తెలియజేసారు. ఈ షాపుల లీజు పిరియడ్ రద్దుచేసి కొత్తగా వేలం వెయ్యమని అధికారులు మార్గదర్శకాలు ఇచ్చినప్పటికిని కమిటీ దానికి భిన్నంగా చేశారనే ప్రచారం పూర్తిగా అవాస్తవం.

నూతన జీవీఎంసీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన మీరు సత్వరమే ప్రత్యేక చొరవ తీసుకుని ఇటువంటి అవినీతి పనులకు సహకరిస్తున్న వారికి గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోట్లాది రూపాయల జీవీఎంసీ ఆదాయం పక్కదారి పట్టకుండా చూడాలని సీపీఐ తరుపున డిమాండ్ చేస్తున్నాను.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం : ఏలయన్స్ క్లబ్ నార్త్ఈస్ట్ కమిటీ వారి ఆధ్వర్యంలో దాబా గార్డెన్స్ రమాదేవి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాము ముందుగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ ప్రభాకర్ హాజరయ్యారు అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు కనుక ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు పండిట్ జవహర్లాల్ నెహ్రూ భారతదేశ తొలి ప్రధానిగా భారతదేశానికి చేసిన నిస్వార్థ సేవలను కొనియాడారు వివిధ సాంస్కృతిక పోటీల్లో విజేతలైన రమాదేవి పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు జె.అనూరాధ, కార్యదర్శి జె. లక్ష్మణరావు సంస్థ ప్రతినిధులు ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఎస్ సోమరాజు కె మధుబాబు కోశాధికారి డి.సత్యనారాయణ ఈశ్వర ప్రసాద్ గుప్తా పాఠశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పురాతత్వాన్ని తవ్వితీద్దాం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

# దిల్లీలో పాఠశాలల మూసివేత..

## వాయు కాలుష్యం ఎఫెక్ట్



దిల్లీ: దేశ రాజధాని దిల్లీని వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ కాలుష్యంపై సుప్రీంకోర్టు సైతం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే స్పందించిన ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సోమవారం నుంచి రాష్ట్రంలోని మొత్తం పాఠశాలలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఆన్‌లైన్ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ప్రభుత్వ అధికారులు సైతం వర్క్ ఫ్రమ్ హోం చేయనున్నట్లు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. వారం రోజులపాటు ఈ నిబంధనను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వీలైనంత వరకు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం ఇవ్వాలని ప్రైవేటు సంస్థలకు సూచించారు. వాహనాలు తిరగడాన్ని నియంత్రించేందుకే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నగరంలో దుమ్మురేగకుండా అన్ని నిర్మాణ కార్యక్రమాలను సైతం నాలుగు రోజులపాటు నిలిపివేయాలని ఆదేశించారు. దీపావళి పర్వదినం అనంతరం దిల్లీతోపాటు సమీపంలోని గుడ్‌గావ్, నొయిడా, ఘజియాబాద్ పట్టణాలు సైతం తీవ్ర వాయు కాలుష్యాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ కాలుష్యంపై శనివారం సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. 'పరిస్థితి ఎంత దిగజారిందో మీరే చూడండి. ఇళ్లల్లో కూడా మాస్కులు ధరిస్తున్నాం' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. దిల్లీ సరిహద్దు రాష్ట్రాలైన పంజాబ్, హరియాణా, యూపీల్లో ఏటా పంట చేతికొచ్చిన తర్వాత రైతులు మిగిలిన వ్యర్థాలను పొలాల్లోనే దహనం చేస్తుంటారు. ఫలితంగా దిల్లీ వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతుంటుంది. అయితే వాటిని దహనం చేయకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అయితే ఈ సమాధానంపై సుప్రీం అసంతృప్తి వ్యక్తం చేసింది. రైతుల వల్లే కాలుష్యం జరుగుతుందని ఎందుకు ఒక అంచనాకొస్తున్నారు? ఈ కాలుష్య పరిస్థితులకు అది ఒక కారణం మాత్రమే. మిగిలిన వాటి గురించి ఏం చెప్తారు? కాలుష్య నియంత్రణకు ఏం చేస్తున్నారు? కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా కానివ్వండి.. మీ ప్రణాళిక ఏంటో మాకు వెంటనే తెలియజేయండి. రెండు రోజుల లాక్‌డౌన్ ఏమైనా విధిస్తారా' అంటూ కేంద్రంపై ప్రశ్నల వర్షం కురిపించింది.

# జివిఎంసి లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కమిషనర్




విశాఖపట్నం - డాక్టర్ మోహన్స్ డయాబిటిస్ స్పెషలిస్ట్ సెంటర్ ఆధ్వర్యంలో జివిఎంసి ప్రధాన కార్యాలయంలో శనివారం వైద్య శిబిరాన్ని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ మోహన్స్ డయాబిటిస్ స్పెషలిస్ట్ సెంటర్ ఆధ్వర్యంలో జివిఎంసి ఉద్యోగుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేసిన హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వైద్య శిబిరంలో షుగర్ టెస్ట్ లు, బిపి, ఈ.సి.జి మొదలైన టెస్టులు చేయడం జరుగుతుందని, జివిఎంసి లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, డాక్టర్ మోహన్స్ డయాబిటిస్ స్పెషలిస్ట్ సెంటర్ డాక్టర్లు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కవిసమయం

### ఊహల-పల్లకి

కల-కల-కల
కిల-కిల-కిల
కోకిలమ్మ కుహు; కుహు;లు చేశావె!
గల -గల -గల
గిల-గిల-గిల
గోదావరి నడకల్లా!
వోయిలు -వొలక బోసావె!
చల - చల- చల
చిల-చిల-చిల
వాన చినుకుల్లా!
వాలావే - నా ఒంటిపైనా! ...॥కల॥
జల-జల-జల
జిల-జిల-జిల
అంతర జాలం చూపించవే ఇకనైనా!
వేయనా!... తీయనా!
తియ్యినా!... వేయనా!
జమ చెయ్యినా!
నా ఆర్థిక లావాదేవీలు
నీ కుహు:రంలో
తేలనా!... ములగనా!
ములగనా!.. తేలనా!
తేలి - తేలి- ములగనా!
నీ నది నీటి మడుగులో
డల - డల - డల
డిల- డిల- డిల
డమరుకం మ్రోగించనా
నీ మదిలోనా! ...॥కల॥
బల - బల-బల
బిల-బిల-బిల
తిరిగానే - తిరిగానే నీ చుట్టూ బొంగరంలా!
ఓనాడు
పల - పల-పల
పిల- పిల- పిలా
నీ ఊహల- పల్లకిలో ఊగనా!
పిల్లన గ్రోవి మోగించనా! ఈనాడు ఇకపైనా! ...॥కల॥

...కవితా రచన
యల్:సిద్ధు

# పంచాంగం

మాసం : కార్తీక; తిథి : దశమి ఉ.8.48; పూర్వాభాద్ర రా.7.40; వ.తె.5.32ల

ఆదివారం 14-11-2021

**మేషం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించవలసివస్తుంది. భాగ స్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. **వృషభం** :రావల సిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచన లుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. **మిథునం** : కోర్టు వ్యవహారాలు, స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. **కర్కాటకం** : స్త్రీలకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత అవసరం. సోదరీ సోదరుల మధ్య అవగాహన కుదురుతుంది. బంధువుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **సింహం** : బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొంటారు. ఎదుటి వారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. **కన్య** : నిరుద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. **తుల** : మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. **వృశ్చికం** : స్త్రీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. ఏజెంట్లకు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తిఉండదు. **ధనుస్సు** : పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. బంధు మిత్రులతో సఖ్యత నెలకొంటుంది. సోదరీ, సోదరులతో ఏకీభవించలేకపోతారు. **మకరం** :రాజకీయ నాయకులు సభలు, సమావేశాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. మీ సంతానం విద్య, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. వృత్తి, వ్యాపార రంగాల వారికి సదవ కాశాలు లభిస్తాయి. **కుంభం** : ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. వాతా ఎమవరణంలో మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాల వారికి వాతావరణం అనుకూలిస్తుంది. **మీనం** :వ్యాపారాభివృద్ధికి అహర్నిలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహించండి. అర్థాంతరంగా నిలిపి వేసిన పునఃప్రారంభమవుతాయి. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి.

# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

## సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రహ్మణ్యేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువ జామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్ర హ్మణ్యేశ్వరునికి సమర్పిం చడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయా రుచేసి, కొబ్బరి కాయలు, అరటి పళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలు దేరుతారు. సుబ్రహ్మణ్యేశ్వరుడు సర్పాకారుడు కావ డంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలం కరిస్తారు. అనంతరం, పాలు కోడి



గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు. అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు.

అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లి విరి యాలని మనసావాచా అందరూ పూజిస్తారు. పార్వతీ పరమేశ్వరుల ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయ ధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవ సేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజ లందుకునే దైవం కుమారస్వామి అని పురాణాలు చెబు తున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబుతున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫుటమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

### మానవత్వం చాటుకున్న ధోనీసేన నాయకుడు

## సాయిబాబా దురియా



అనంతగిరి : ప్రపపంచ మానవాత దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఎక్స్ ఎంపిటిసి సాయిబాబా దురియా రోడ్డు లో తిరిగే ఒక బిచ్చగాడికి పిలిచి తినడానికి టిఫిన్ పెడుతూ ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా మీరైనా మేమైనా మనమందరం ఒక్కటేనంటూ మానవాత చూపించిన వాస్తవానికి మీరు చూస్తున్నారు.

## మూడు నల్ల చట్టాలు వెనక్కి తీసుకోవాలి

### -సీపీఐ మండల కార్యదర్శి గరకినరాజు




దేవరాపల్లి : కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి గరికిన రాజు డిమాండ్ చేశారు. శనివారం మండల సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...

రైతు ప్రజా ఉద్యమాలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పట్టవా ఈ ఉద్యమంలో సుమారుగా 700 మంది రైతులు పైగానే అమరులయ్యారని, జాతీయ ఆస్తులన్నీ తాకట్టు పెట్టుకుంటూ పోతే దేశ సంపదను ఆదాని, అంబానీలకు కట్ట పెడుతుందని దీంతో ప్రభుత్వ పనితీరుపై ఇప్పటికే ప్రజల్లో అసంతృప్తి మొదలైందని, లక్షలాది మంది రైతులు, కార్మికులు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, సహా కేంద్ర ప్రభుత్వ పని తీరుపై నిరసన తెలియజేస్తున్నప్పటికీ ప్రభుత్వ మొండి వైఖరి మార్చుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేకూర్చే విధంగా చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కె. రవి, ఎస్.శివ పాల్గొన్నారు.

## హిందీ పరీక్షా ఫలితాలు విడుదల

భీమునిపట్నం : ఆదర్శ హిందీ ప్రేమీ మండలి భీమునిపట్నం శాఖ మరియు దక్షిణ భారత హిందీ ప్రచార సభ చెన్నై ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25,26తేదీలలో జరిగిన హిందీ పరీక్షలలో 19మంది హాజరయ్యారనీ, ఒక విద్యార్థి తప్ప ప్రధమ శ్రేణిలోను, ద్వితీయ శ్రేణి లోను పాసయినట్లు పరీక్ష తెలిపారు. పాస్ అయినట్లు ఆదర్శ హిందీ ప్రేమీ మండలి కాళ్ళ సూర్య రామకృష్ణారావు తెటలిపారు. పాసయిన విద్యార్థులు ను కృష్ణారావు మాష్టర్, ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవఅధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అభినందించారు.

### ఈనెల 14 నుంచి 20 వరకూ

## గ్రంధాలయ వారోత్సవాలు

భీమునిపట్నం : అజాదీకా అమృత మహెూత్సవం సందర్భంగా భీమునిపట్నం శాఖా గ్రంథాలయంలో ఈనెల14 నుండి 20వరకు గ్రంథాలయ వారోత్సవములు నిర్వహించనున్నట్లు భీమిలి శాఖ గ్రంథాలయం గ్రంధపాలకుడు వి.వి.జి.యస్ శంకర్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారోత్సవాల సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులుకు వివిధ రకాలైన పోటీలు నిర్వహించనున్నట్లు అన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 20 తేదీఉదయం స్థానిక శాఖా గ్రంథాలయంలో బహుమతి ప్రధానము చేయనున్నట్లు చెప్పారు.

## తనపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి..

### సాలికమల్లవరం వీఆర్పీ పెదిరెడ్ల భూదేవి పోలీసులకు ఫిర్యాదు



మాట్లాడుతున్న పెదిరెడ్ల భూదేవి

గొలుగొండ : మా గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఇజిఎస్ సోషల్ ఆడిట్ జరుగుతుండగా నాపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని విఆర్పి పెదిరెడ్ల భూదేవి శనివారం నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భూదేవి స్థానిక విలేకరులతో మాట్లాడారు. గొలుగొండ మండలం సాలికమల్లవరం గ్రామ పంచాయతీ వీఆర్పీగా సుమారు 13 సంవత్సరాల నుండి పని చేస్తున్నానన్నారు. శనివారం యధావిధిగా తన విధుల్లో భాగంగా ఎన్ఆర్ఇజిఎస్ సోషల్ ఆడిట్ నిమిత్తం ఉదయం సోషల్ ఆడిట్ అధికారి, ఉపాధి కూలీలు, మేట్లు మొత్తం కలిగి వెంకటాపురం గ్రామం తాలుకా జీడిమామిడి తోటలో కొలతలు కొలుస్తున్న సమయంలో సాలికమల్లవరం గ్రామానికి చెందిన పెదిరెడ్ల శ్రీనివాసరావు ఉదయం సుమారు 9 గంటలకు మా దగ్గరకు వచ్చి ఇప్పుడు మీరందరూ కలిసి గవర్నమెంట్ సొమ్మును అన్యాయంగా కాజేస్తారా అని కేకలు వేశారన్నారు.

దీంతో తాను ఎందుకు అలా మాట్లాడుతున్నావని అడగ్గా నువ్వేంటి నన్ను అడిగేది అని నేను చెప్పుకోలేని విధంగా నానా బూతులు తిడుతూ నా గుండెలపై చేయి వేసి నన్ను తోసి వేసి తనను అవమానిం చారన్నారు. ఉద్దేశ్య పూర్వకంగా చేతులతో కొట్టి నువ్వు ఊరిలో ఉద్యోగం ఎలా చేస్తావో చూస్తానంటూ బెదిరింపులకు గురి చేశారన్నారు. వెంటనే ఈ విషయాన్ని నా భర్తకు తెలియజేసి పెదిరెడ్ల శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



నర్సీపట్నం రూరల్ సిఐకు ఫిర్యాదు చేస్తున్న భూదేవి

## సత్యదేవుని నిత్యన్నదాన ప్రధకానికి

### రూ.1,01,115/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం సిద్దాంతం గ్రామానికి చెందిన కాసు గుర్తి వెంకటరామన్న రూ.1,01,115/- విరాళ మును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావుకు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో మే17వ తేదీన కాసు గుర్తి వెంకటరామన్న పేరున అన్నదానం జరిపించ వలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

## సీఎం జగన్ మోహన్ రెడ్డితోనే అభివృద్ధి



అచ్యుతాపురం : సీఎం జగన్ మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ డీసీసీబి చైర్మన్ యు సుకుమార్ వర్మ అన్నారు. శనివారం మండలంలో దిబ్బపాలెం (సెజ్ కాలనీ) లో ఎంపీటీసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎంపీటీసి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కో - జడ్పీటిసీ నర్మాల కుమార్, వైసిపి నాయకులు కూండ్రపు విమలనాయుడు, ఎంపిటీసీ లాలం శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్ కడప స్పోర్ట్స్ స్కూలుకి

## జ్ఞాన సరస్వతి విద్యార్థినిలు



అచ్యుతాపురం : వైఎస్ఆర్ కడప స్పోర్ట్స్ స్కూలుకి పూడిమడక జ్ఞాన సరస్వతి స్కూల్ విద్యార్థినిలు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండంట్ ఎరిపల్లి నూకరాజు శనివారం తెలిపారు. మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడక జ్ఞాన సరస్వతి పబ్లిక్ స్కూలులో 5 వ తరగతి చదువుతున్న చోడిపల్లి సాయి తేజశ్వని, కొవిరి నవ్యశ్రీ గత నెల 28 న గుంటూరు ఆచార్య యూనివర్సిటీ ప్రాంగణంలో రాష్ట్రస్థాయిలో జరిగిన ఎంపికలో స్పోర్ట్స్ స్కూలుకి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల యాజమాన్యం అర్జీల కాసుబాబు, ఎరిపల్లి వెంకటస్వామి, ఎం నవకిశోర్, వై దిలీప్ కుమార్ లు తదితరులు అభినందించారు.

## ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనువాస్ కు అభినందనలు వెల్లువ

పరవాడ : స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నుకోబడిన విశాఖ వైసిపి నగర అద్యక్షులు వంశీకృష్ణ శ్రీనువాస్ యాదవ్ కు శనివారం అభినందనలు వెల్లువెత్తాయి.

దీంట్లో బాగంగా అయన్ని 79వ వార్డు వైయస్ అర్ సిపి సినియర్ నాయకులు కాసు అంజిరెడ్డి పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నుకోబడినందుకు గానూ వంశీకృష్ణ శ్రీనువాస్ యాదవను కాసుఅంజిరెడ్డి అభినందించారు.

రానున్న రోజుల్లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనువాస్ యాదవ్ మరిన్నీ ఉన్నత పదవులు పొందాలానీ అయన ఎంచుకున్న రాజకీయ రంగంలో ఉన్నత స్థాయికి ఏదుగాలానీ అకాక్షించారు. ఈ కార్యక్రమంలో పండూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులందరికీ

## జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ స్టాక్ ఆప్షన్స్

విశాఖపట్నం : భారతదేశంలో అత్యంత పర్యావరణ అనుకూల పెయింట్స్ తయారీ కంపెనీ జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్, అక్టోబర్ 2021లో రూ.100 కోట్ల అమ్మకాల మార్కును (100 మైలురాళ్లలో 100 సాధించిన జెఎస్‌డబ్ల్యూ పెయింట్స్) అధిగమించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1000 కోట్ల రెవెన్యూ సాధించాలన్న లక్ష్యసాధన వైపు ఈ రూ.100 కోట్ల అమ్మకాలు జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్‌ను ముందుకు నడిపిస్తాయి. ఆర్థిక సంవత్సరం 22 ప్రథమార్థంలో కంపెనీ సుమారు 120 శాతం వృద్ధిని చూసింది. ఈ సమయంలో డెకరేటివ్ వ్యాపారం మూడు రెట్లు పెరిగింది. వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించిన 100 వారాల్లోనే దేశవ్యాప్తంగా తన ఉనికిని చాటుకున్న ఏకైక భారతీయ పెయింట్స్ కంపెనీగా జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ నిలించింది. జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ క్షితిజ్ ఈఎస్ఓపీ 2021 పేరుతో ఉద్యోగులందరికీ ఎంప్లాయ్ స్టాక్ ఆప్షన్స్ ప్లాన్ అందిస్తోంది. ఒక భారతీయ పెయింట్స్ కంపెనీ ఉద్యోగులకు ఈఎస్ఓపీ అమలు చేయడం ఇదే మొదటిసారి. ప్రతీ ఉద్యోగి కంపెనీకి చెందిన ఈక్విటీ షేర్లు అందుకుంటారు.

## మ్యూజియం షాపుల దరఖాస్తుల గడువు పొడిగింపు

### ఐటిడిఎ పిఓ గోపాలక్రిష్ణ రోణంకి

పాడేరు : అరకులోయ మ్యూజియం లోని షాపులు కేటాయింపుకు దరఖాస్తులు స్వీకరణ గడువు ఈ నెల 17 వ తేదీ వరకు పొడిగించామని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గోపాల క్రిష్ణ రోణంకి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నిర్మాణం పూర్తి చేసిన 26 షాపులు, నిర్మాణదశలో ఉన్నటువంటి మొదటి అంతస్థులో ఉన్న 26 షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. దరఖాస్తులు అరకు మ్యూజియం లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి కలిగిన గిరిజన యువత పూర్తి చేసిన దరఖాస్తులు ఐటిడిఎ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక బాక్స్ లో వేయాలని తెలియజేశారు.

## మూడు రోజుల నుంచి విద్యుత్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

అనంతగిరి : మండలంలోని .. పినకోట పంచాయతీ. లో మూడు రోజుల నుంచి విద్యుత్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో త్రాగునీరు లేక హాస్టల్లో పిల్లలు స్నానానికి హాస్పిటల్ లో ఫ్రిజ్ పనిచేయక మందులు కొరకు చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది ఈ పాస్ రైస్ మిషన్ కి ఛార్జింగ్ లేకపోవడం తో ప్రజలకు బియ్యం ఇవ్వలేక పోతున్నారు ఇలా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు కరెంటు సక్రంగా ఉండేటట్టు చుడమని ప్రజలు కోరుతున్నారు.

## గంజాయి తోటలు ధ్వంసం

చింతపల్లి : జిల్లాలోని చింతపల్లి, జి.మాడుగుల మండలాల్లో శుక్రవారం పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో (ఎస్ఈబీ), రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు, సిబ్బంది సంయుక్తంగా గంజాయి తోటలను ధ్వంసం చేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో కమిషనర్ వినీత్ బ్రిజ్‌లాల్ ఈ కార్యక్రమాన్ని రూరల్ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావుతో కలిసి పరిశీలించారు.

## 2021 సంవత్సరంలో 100 కు పైగా లేపరోస్కోపీ సర్జరీలు పూర్తి చేసుకున్న ఏఐఎన్‌యూ హాస్పిటల్

విశాఖపట్నం : యురాలజీ మరియు నెఫ్రాలజీ చికిత్సల కొరకు అధ్భుతమైన కేంద్రం ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ మరియు యురాలజీ. దక్షిణ భారతదేశంలో ప్రముఖ మూత్రపిండాల సంరక్షణ వైద్యశాలలో ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఒకటి. ఆంధ్రప్రదేశ్ మరియు పొరుగు రాష్ట్రాలైన ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన సంరక్షణ వైద్య సేవలను గత రెండు సంవత్సరాలుగా అందిస్తున్నది. ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ మరియు యురాలజీ వైజాగ్ వారు 2021వ సంవత్సరములో ఇప్పటివరకు 100కు పైగా లాపరోస్కోపిక్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు సగర్వంగా ప్రకటిస్తుంది. లాపరోస్కోపి లేదా కీ%--%హెూల్ శస్త్ర చికిత్సను చిన్న రంధ్రంగా అంటే 1 సెం.మీ. కంటే తక్కువ పరిమాణంలో కోత పెట్టటం ద్వారా ఆపరేషన్ నిర్వహిస్తారు. ఈ పద్దతి వలన రోగులకు నొప్పి తక్కువగా ఉంటుంది, త్వరితంగా కోలుకుంటారు మరియు హాస్పిటల్ నందు ఎక్కువ కాలం ఉండాల్సిన అవసరం ఉండదు. ఏఐఎన్‌యు నిర్వహించిన 100 లాపరోస్కోపిక్ శస్త్ర చికిత్సలలో సుమారు 15 మంది పిల్లలు అందులోను 8 మంది పసిబిడ్డలు అంటే ఒక సంవత్సరంకంటే తక్కువ వయసు కలిగినవారు. పిల్లలకు లాపరోస్కోపిక్ శస్త్ర చికిత్స చేయటం సాంకేతికపరంగా ఒక సవాలు వంటిది. అయినప్పటికి ఆ వయసు కల సున్నితమైన వయోవర్గం వారికి అత్యంత సౌకర్యవంతమైనది. పియుజె అవరోధం, వెసికోరెటెరిక్ రిఫ్లక్స్వవంటి మూత్రనాళం వంకర వగైరా వంటి మూత్రనాళం మార్గములో పుట్టుకతో సంభవించిన అవరోధాలను సరిచేసే పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలు సుమారు 25 మంది రోగులకు నిర్వర్తించారు. మూత్రపిండాల క్యాన్సర్స్ నందు గతంలో మొత్తం మూత్రపిండాలు తొలగించేవారు. కానీ ఏఐఎన్‌యు నెఫ్రాన్ స్పారింగ్ శస్త్ర చికిత్స ద్వారా అనేక మంది రోగులలో కణితి (ట్యూమర్)ని మాత్రమే తొలగించటం చేసారు. మూత్రపిండాలు సంరక్షించారు. ప్రొస్టేట్ (పురుషగ్రంధి) మరియు మూత్రాశయ క్యాన్సర్ల విషయంలో కూడ అతి తక్కువ కోత కలిగిన లాపరోస్కిపిక్ శస్త్ర చికిత్సలు నిర్వహించటం ద్వారా ఇటువంటి దుర్బరుల్కెన రోగులు త్వరితంగా కోలుకోవటానికి దోహదం చేశారు. ఈ సందర్భంగా ఈ అద్భుతమైన వైద్య లక్ష్యలు సాధనకు మాకు నిరంతర మద్దతు అందించిన మరియు మమ్మల్ని విశ్వసించిన మా రోగులు అందరకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. కోవిడ్ మహమ్మారి కాలంలో సైతం, అంతరాయం లేని మూత్రపిండాల సంరక్షణ సేవలను నాణ్యతతో రాజీపడకుండా మేము కల్పించాము. మరియు రోగులకు సంరక్షించాము. గడచిన రెండు సంవత్సరాలలో 30,000 మంది రోగులకు అవుట్ పేషెంట్ విభాగం ద్వారా వైద్యసేవలు అందించాము. 5000 మంది రోగులకు పైగా డయాలసిస్ సేవలు కల్పించాము. సుమారు 2800 శస్త్ర చికిత్సలు నిర్వహించాము. ఇదంతా కూడా మా అంకిత భావంతో సేవలు అందించే వైద్య బృందం, సిబ్బంది మరియు ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు రాత్రి పగలు కష్టించి పనిచేయటం వలననే సాధ్యపడిరదని హాస్పిటల్ యాజమాన్యవర్గం తెలిపింది. నాణ్యమైన సేవలు మా రోగులకు అందించటం మా లక్ష్యం అన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సేవలే తమ లక్ష్యం

విశాఖపట్నం : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని నూతనంగా అర్బన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ బాధ్యతలు స్వీకరించిన పద్మావతి అన్నారు. వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో ఆమెను శాలువతో సత్కరించారు.

ఈ సందర్భంలో ప్రయాణి కులకు మెరుగైన సేవలు తో పాటు ఉద్యోగులందరిని సమ దృష్టి తో చూసి సంస్థ అభివృద్ధి కి కృషి చేయాలని ఫెడరేషన్ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, విజయనగరం జోనల్ అధ్యక్షుడు ఎ.వి.వి.ఎస్. నారాయణ, రీజియన్ కార్యదర్శి ఎస్.వి.రావు, కోశాధికారి అప్పలరెడ్డి నాయ కులు సోంబాబు, ఎం.చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఘాట్ రోడ్డు మరమ్మతులకు చర్యలు

## - ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అనంతగిరి : అరకులోయ ఘాట్ రోడ్డులో గోతులు ఏర్పడి వర్షపు నీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు శెట్టిఆనంద్ తదితరులు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ దృష్టికి తీసుకుని వెళ్లగా ఘాట్ రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అనంతగిరి మండలంలో శనివారం పర్యటించిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అనంతగిరి సమీపంలోని ఘాట్ రోడ్ లో నిలిచిన వర్షపునీటిని పరిశీలించారు .ఈ మేరకు ఎన్ హెచ్ఏ ఐ అధికారులతో మాట్లాడి ఘాట్ రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రం





ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎమ్మె ల్యేలు కలిసి వినతిపత్రం అంద జేశారు. దీనిపై ఇప్పటికే ఆర్ ఐ ఓ తో పాటు ఐటీడీఏ పీవో చర్చిం చానని పరీక్షా కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడు తున్నానని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో ఆయనతోపాటు వైఎస్ ఆర్సిపి నాయకులు శెట్టి గంగా ధర్ స్వామి సర్పంచ్ సింహాద్రి, రామరాజు తదితరులు పాల్గొన్నారు,

# నిలిచిపోయిన ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రతా చర్యలు

## - విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్.,



విజయనగరం : జిల్లాలో వివిధ కారణాలతో నిలిచిపోయిన సర్పంచ్, పంచాయతీ వార్డులు, మున్సిపల్ వార్డు మరియు ఎంపిటిసి ఎన్నికలను ప్రశాంతంగా, నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక శనివారం తెలిపారు. (1) జిల్లాలో భోగాపురం మండలం లింగాలవలస, నెల్లిమర్ల మండలం ఎటి అగ్రహారం గ్రామ సర్పంచ్ పదవులకు మరియు ఎల్.కోట మండలం రేగ గ్రామ పంచాయతీ 7వ వార్డు, మక్కువ మండలం కాశీపట్నం పంచాయతీ 1వ వార్డు సభ్యులకు నవంబరు 14న (2) విజయనగరం మున్సిపల్ కార్పొరేషను 1వ వార్డు (పూల్‌బాగ్) కౌన్సిలర్ పదవికి నవంబరు 15న (3) జిల్లాలో నెల్లిమర్ల మండలం బూరాడపేట, భోగాపురం మండలం గూడెపువలస, గుర్ల మండలం నాగళ్ళవలస, గరివిడి మండలం వెదుళ్ళవలస, మెంటాడ మండలం కుంటినవలస, బలిజిపేట మండలంపెదపెంకి, పార్వతీపురం ఎంఆర్ నగరం, రామభద్రపురం మండలం బూసాయవలస, మక్కువ మండలం ఎ.వెంకంపేట గ్రామాల్లో తొమ్మిది ఎం.పి.టి.సి. స్థానాలకు నవంబరు 16న ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంతయుత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల భద్రతా ఏర్పాట్లును పర్యవేక్షించేందుకు అదనపు ఎస్పీ స్థాయి అధికారిని బాధ్యులుగా నియమించామన్నారు. ఇప్పటికే ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ఎన్నికలు నిర్వహించే ప్రాంతాల్లో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, ఎటువంటి అల్లర్లు జరగకుండా సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను బైండోవరు చేసామన్నారు. అదే విధంగా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామసభలు నిర్వహించి కోరామన్నారు. అదే విధంగా ఎన్నికల నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేం దకు రూట్ మొబైల్స్, స్ట్రైకింగు మరియు స్పెషల్ స్ట్రైకింగు ఫోర్సులు, పోలింగు కేంద్రాల వద్ద సిబ్బందిని ప్రత్యేకంగా నియమించామన్నారు. అదే విధంగా జోనల్ ఇన్‌చార్జ్‌లు, గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు జరగకుండా పికెట్లు, తనిఖీలు చేపట్టేందుకు చెక్ పోస్టులు, ఈవిఎంల భద్రతకు గార్డులు, కంట్రోల్ రూం, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, షాడో పార్టీలు, కమ్యూనికేషన్ సిబ్బందిని వేరువేరుగా నియమించామన్నారు. ఎన్నికలను సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సుమారు 800మందిపోలీసు సిబ్బంది, అధికారులను వినియోగి స్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేందుకు ప్రజలందరూ పోలీసుశాఖకు తమ సహకారాన్ని అందించాల్సిందిగా జిల్లా ఎస్పీ కోరారు. ఎన్నికల భద్రతా సిబ్బందిని సమన్వయం చేస్తూ, భద్రతను పర్యవేక్షించేందుకు సబ్ డివిజను డిఎస్పీలు, సంబంధిత సిఐలు, ఎస్ఐలను నియమించినట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపికతెలిపారు.

## ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనువాస్ కు

# అభినందనలు వెల్లువ



పరవాడ : స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నుకోబడిన విశాఖ వైసిపి నగర అద్యక్షులు వంశీకృష్ణ శ్రీనువాస్ యాదవ్ కు శనివారం అభినందనలు వెల్లువెత్తాయి.

దీంట్లో బాగంగా అయన్ని 79వ వార్డు వైయస్ అర్ సిపి సినియర్ నాయకులు కాసు అంజిరెడ్డి పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నుకోబడినందుకు గానూ వంశీకృష్ణశ్రీనువాస్ యాదవను కాసుఅంజిరెడ్డి అభినందించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనువాస్ యాదవ్ మరిన్నీ ఉన్నత పదవులు పొందాలని అయన ఎంచుకున్న రాజకీయ రంగంలో ఉన్నతస్థాయికి ఏదుగాలానీ అకాక్షించారు. ఈ కార్యక్రమంలో పండూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదోపిడి నుండి కాపాడండి మహాప్రభో

## - జిల్లా జడ్జి కి వేడుకున్న కాంట్రాక్టు ఉద్యోగులు




పాడేరు : స్థానిక తలరసింగ్ పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన జిల్లా కోర్టు జడ్జి ఆధ్వర్యంలో గిరిజనుల హక్కులు ,చట్టాలపై చర్చ సమావేశంలో మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి నాగరాజు వేడుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యా జడ్జి కాంట్రాక్టు ఉద్యోగులకు శ్రమ దోపిడీ నుండి కాపాడా లని,కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్చే యాలని వేడుకొన్నారు. విశాఖపట్నం జిల్లా గిరిజన ప్రాంతంలో గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు ప్రాతిపదికన కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులుగా గిరిజన ప్రజలకు క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. 2002 సంవత్సరంలో ప్రభుత్వం వారు నిర్వహించిన డి ఎస్ సి ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ల పద్ధతిలో ప్రభుత్వ శాంక్షన్ పోస్టుల్లో మమ్మల్ని నియమించడం జరిగిందని తెలిపారు.ఒక శాశ్వత ఉద్యోగి ఎంత పని అయితే చేస్తున్నారో, కాంటాక్ట్ ఉద్యోగిగా మేము కూడా అంతే పని చేస్తున్నామని తెలిపారు.

గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అయినా ఇద్దరూ ఒకే రకమైన పని చేస్తున్నప్పుడు ఆ ఇద్దరికీ కూడా " సమాన పనికి సమాన వేతనం" ఇవ్వాలన్నా ఉత్తర్వులను ఈ ప్రభుత్వాలు తుంగలో తొక్కి కాంట్రాక్టు ఉద్యోగుల చేత శ్రమదోపిడి చేస్తూ వెట్టిచాకిరి చేయిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.రెగ్యులర్ ఉద్యోగికి 70 వేలు జీతం చెలిస్తుంటే కాంట్రాక్టు ఉద్యోగి 30000 లోపే జీతాలను చెల్లిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీల వలన ఇతర ఉద్యోగాల్లో వెళ్లకుండా చేస్తున్న ఈ ఉద్యోగం లోనే కొనసాగుతున్నామని అన్నారు. గత 18 సంవత్సరాలుగా రెగ్యులర్ ఉద్యోగి పొందుతున్న ఎన్నో ప్రభుత్వ సౌకర్యాలను ఆర్థిక వనరులను కాంటాక్ట్ ఉద్యోగులుగా మేము కోల్పోతున్నామని వాపోయారు. ఇది ప్రభుత్వం చేస్తున్న శ్రమదోపిడి అని భావిస్తున్నామనికావున గత 18 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయక పోయినప్పటికీ గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వులు సమాన పనికి సమాన వేతనం అయినా అమలు జరిగేలా గా ప్రభుత్వానికి సూచించాలని గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి సభాముఖంగా విన్నవిస్తూ వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన జడ్జిగారు ఇది పై కోర్టులకు వెళ్లే సమస్యని దీనికి సంబంధించిన న్యాయ సలహాలు ఇవ్వగలమని మీరిచ్చిన వినతిపత్రాన్ని పై స్థాయికి పంపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపతి రాజు సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## గునుపూడి హైస్కూల్‌లో

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

నాతవరం : నాతవరం మండలం గునుపూడి పాఠశాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న శనివారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమం సందడిగా జరిగింది. ముందుగా ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధి కోసం చర్చించారు. ఈ వేడుకలో భాగంగా పూర్వ విద్యార్థి, నర్సీపట్నానికి చెందిన అక్షయ ఆసుపత్రి వైద్యుడు మల్లిక్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు గురువులు, కమిటీ చైర్మన్ అంకంరెడ్డి జమీలు, గొర్లె నాగేశ్వరరావు, పైల పోతురాజు, స్కూల్ చైర్మన్ శ్రీనివాసరావు, చిటికెల నాగేశ్వరరావులతో పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ జీవోలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారు

## - ఆర్‌టిఐ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ



దేవరాపల్లి : డిప్యూటేషన్లు రద్దు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో కు జిల్లా వైద్యశాఖ అధికారులు తూట్లు పొడుస్తున్నారని ఆర్‌టిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి రమణ ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా వైద్య శాఖలో డిప్యు టేషన్లు రద్దు చేస్తూ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ జారీచేసిన జీవోను జిల్లాలా సరిగా అమలు చేయడం లేదని అన్నారు. దీంతో ప్రభుత్వ ఆశయానికి గండికొట్టినట్లు ఆయన అభిప్రాయపడ్డారు. వైద్య ఆరోగ్యశాఖలో రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటేషన్లను రద్దు చేస్తూ , ఆగస్టు 16 తేది కల్లా వైద్య ఆరోగ్యశాఖలో డిప్యుటేషన్పై పనిచేస్తున్న ఉద్యోగస్తులు మాతృ స్థానాలకు వెళ్లి రిపోర్టు చేయాలని, ఆగస్టు 13 తేదీన జీవో జారీ చేస్తూ ఆదేశాలిచ్చారని, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ జారీచేసిన ఉత్తర్వుల వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పీ.హెచ్.సి లకు మహర్దశ పట్టినట్లు కే.వీ .రమణ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే కేజీహెచ్, ఏఎంసీలలో పనిచేస్తున్నవారి డిప్యూటేషన్లు రద్దు చేసి ఈ ఈ ఈ ఆదేశాలు ఇస్తూ బహిరంగంగా ప్రకటించారని, కానీ జిల్లా వైద్యశాఖ లో పనిచేస్తున్న వారి విషయంలో అధికారులు దోబూచులాడుతున్నారని అన్నారు. ముఖ్యంగా 38 మంది ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పీహెచ్సీల్లో జీతాలు పొందుతూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ పట్టణ ప్రాంతాల్లో సౌకర్యాలను అనుభవిస్తున్నారని, దీని వలన గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అందక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీరిలో కొంతమంది మాతృ స్థానాలకు వెళ్లగా , ఇంకొంత మంది మాతృ స్థానాలకు వెళ్లవలసి ఉందని అన్నారు. ముఖ్యంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డిప్యూటేషన్లను రద్దు చేస్తూ మాత్రం స్థానాలకు వెళ్లాలనె ఉన్నత ఆశయంతో జీవో విడుదల చేసి తక్షణమే అమలు జరపాలని డైరెక్టర్ అమరావతి ఆదేశాలు ఇచ్చినప్పటికీ, జిల్లా వైద్యశాఖ అధికారులు దీనిని పూర్తిస్థాయిలో అమలు పరచడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. దీనిపై డైరెక్టర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారిని స్వయంగా కలిసి పిర్యాదు చేయడం జరుగుతుందని రమణ అన్నారు.

# డీవైడర్‌ను ఢీకొట్టిన గ్యాస్ లారీ




మాకవరపాలెం : మాకవరపాలెం తామరం సెంటర్ వద్ద గ్యాస్ లారీ ఢివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. ఈ ప్రాంతంలో వీధి లైట్లు లేవు, స్పీడ్ బ్రేకర్ లేవు, రోడ్లపై డివైడర్‌కు రంగులు లేక, ప్రమాద హెచ్చరికల బోర్డ్ ఏర్పాట్లు లేక పోవడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# 26న స్టీల్‌ప్లాంట్‌లో 'వంటా-వార్పు'

విశాఖపట్నం : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణే ప్రధాన ?ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ఈ క్రమంలో ఈ నెల 26న వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించనున్నామని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ పేర్కొన్నారు. ప్లాంట్ సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 26న కూర్మన్నపాలెం స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ నుంచి ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వరకు వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ప్రైవేటీకరణ విషయంలో యాజమాన్యం ఇదే వైఖరి ప్రదర్శిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. కో-కన్వీనర్ గంధం వెంకటరావు మాట్లాడుతూ దేశంలోని 100 మంది ఎంపీల సంతకాలతో ప్రధాన మంత్రికి వినతిపత్రం అందించే కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో వై.టి.దాసు, జె.సింహాచలం, కేఎస్ఎన్ రావు, బి.మురళీరాజు, జి.గణపతిరెడ్డి, కొమ్మినేని శ్రీనివాసరావు, డీవీ రమణారెడ్డి, దాసరి సురేశ్‌బాబు, సీహెచ్.సన్యాసిరావు, పరందామయ్య, జీఆర్‌కే నాయుడు, మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు




# బరువు తగ్గించే రాగి అంబలితో ఎన్నో లాభాలు..!

**ధాన్యపు గింజలైన రాగుల్లో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. అవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే రాగులతో తయారు చేసే అంబలిని తాగడం వల్ల మనకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రధానంగా బరువు తగ్గుతారు. ఇంకా చాలా లాభాలే ఉన్నాయి. ఈ క్రమంలో రాగి అంబలిని ఎలా తయారు చేయాలో, దాంతో మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.**





రాగులను కొంత పరిమాణంలో తీసుకుని వాటిని కొన్ని గంటల పాటు నీటిలో నానబెట్టాలి. అనంతరం వాటిని శుభ్రమైన వస్త్రంలో కట్టి మళ్లీ కొన్ని గంటల పాటు ఉంచితే అవి మొలకెత్తుతాయి. కొన్ని సార్లు రాగులు మొలకెత్తడం ఆలస్యం కూడా అవచ్చు. అయినా కొంత సేపు నిరీక్షించి మొలకెత్తిన రాగులను సేకరించాలి. వాటిని బాగా ఎండబెట్టి దంచి పొడి చేయాలి. ఆ పొడిని కొంత నీటిలో వేసి బాగా ఉడికించాలి. దీంతో జావ తయారవుతుంది. ఇందులో అవసరం అయితే జీడిపప్పు, పల్లీలు, కిస్మిస్, తేనె వంటివి కలుపుకోవచ్చు. లేదంటే ఉప్పు, కారం కూడా కలపవచ్చు. అలా కలుపగా వచ్చేదే రాగి అంబలి. దీన్ని నిత్యం తాగితే మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది.

1. రాగి అంబలి శరీరానికి మంచి బలాన్ని ఇస్తుంది. రోజంతా శరీరానికి కావల్సిన శక్తి, పోషకాలు రాగి అంబలి ద్వారా అందుతాయి. దీంతో ఎక్కువ సేపు పనిచేయవచ్చు. రోజంతా ఉత్సాహంగా ఉంటుంది.

2. ఎదిగే పిల్లలకు దీనిని ఇవ్వడం వల్ల శక్తివంతంగా తయారవుతారు. చదువుల్లో బాగా ప్రతిభను కనబరుస్తారు. మెదడు చురుగ్గా ఉంటుంది.

3. రాగి అంబలికి చలువ చేసే గుణం ఉంది. దీంతో శరీరంలో ఉండే అధిక వేడిని తగ్గించుకోవచ్చు.

4. ఒక గ్లాస్ రాగి అంబలి తాగినా చాలా సేపు ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం ఎక్కువగా తినాలనిపించదు. ఇది బరువు తగ్గాలనుకునే వారికి మేలు చేస్తుంది. స్థూలకాయం ఉన్న వారు రాగి అంబలి తాగితే వేగంగా బరువు తగ్గవచ్చు.

5. ప్రతి రోజూ ఉదయం చేసే సాధారణ అల్పాహారానికి బదులుగా రాగి అంబలి తాగితే దాంతో మనం రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. శారీరక ద ృఢత్వం చేకూరుతుంది.

6. బీపీ, షుగర్ నియంత్రణలోకి వస్తాయి. రక్తస్రావం జరుగుతున్న వారికి రాగి అంబలి తాగిస్తే స్రావం ఆగిపోతుంది.

7. రాగి అంబలిని నిత్యం తాగుతుంటే పురుషుల్లో వీర్యం వ ృద్ధి చెందుతుంది.

# అనారోగ్య సమస్యలను మటుమాయం చేసే నువ్వుల నూనె...

**ఇప్పుడంటే అన్నీ రిఫైన్డ్ నూనెలు వచ్చాయి కానీ ఒకప్పుడు మన వాళ్లు గానుగల్లో ఆడించిన నూనెలనే ఎక్కువగా వాడేవారు. అలాంటి నూనెల్లో నువ్వుల నూనె కూడా ఒకటి. తెల్లనివి, నల్లనివి అని రెండు రకాలుగా ఈ నువ్వులు ఉంటాయి. వీటి నుంచి తీసే నూనెలో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. మన శరీరానికి అవసరమైన విటమిన్ ఇ, కాల్షియం, జింక్, ఐరన్, థయామిన్, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో మనకు పుష్కలంగా లభిస్తాయి. ఈ క్రమంలో నువ్వుల నూనెను నిత్యం మన ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**



1. నువ్వుల నూనెలో విటమిన్ ఇ, బిలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని సంరక్షించడమే కాదు, అన్ని రకాల చర్మ సమస్యలను దూరం చేస్తాయి. నువ్వుల నూనెను తరచూ వాడడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది. చర్మం మ ృదువుగా మారుతుంది.

2. నిత్యం స్నానం చేసే ముందు చిన్న పిల్లలకు నువ్వుల నూనెతో మర్దనా చేస్తే వారి శరీరం బాగా ఎదుగుతుంది. మెదడు పదునుగా మారుతుంది. చిన్నారుల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. ఈ నూనెలో ఉండే పోషకాలన్నీ పిల్లలకు లభిస్తాయి. అయితే పెద్దలు కూడా స్నానానికి ముందు నువ్వుల నూనెతో మర్దనా చేసుకోవచ్చు.

3. నువ్వుల నూనెలో ఒమెగా-3,6 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ నిల్వలను తగ్గిస్తాయి.

4. కాపర్, ఇతర పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో ఉంటాయి. దీంతో ఇవి కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి.

కొద్దిగా నువ్వుల నూనెను తీసుకుని కొంచెం వేడి చేసి మోకాళ్లపై రాసుకుంటే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి.

5. పైన చెప్పిన విధంగా నువ్వుల నూనెను శరీరంపై కొవ్వు ఉన్న ప్రాంతాల్లో రాస్తే అధికంగా ఉన్న కొవ్వు కరిగిపోతుంది.

6. నువ్వుల నూనెలో ఉండే పోషకాలు ఎముకలకు ద ృఢత్వాన్ని ఇస్తాయి. రక్తనాళాలను శుభ్రం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి.

7. మధుమేహ వ్యాధి గ్రస్తులు నిత్యం 2 టేబుల్ స్పూన్ల మోతాదులో నువ్వుల నూనెను ఏవిధంగానైనా తీసుకుంటే వారి శరీరంలోని రక్తంలో ఉండే చక్కెర స్థాయిలు తగ్గుముఖం పడతాయి. దీని వల్ల షుగర్ నియంత్రణలో ఉంటుంది.

8. నువ్వుల నూనెతో తలకు మర్దనా చేస్తే జుట్టు బాగా పెరుగుతుంది. వెంట్రుకలు రాలడం తగ్గుతుంది. చుండ్రు సమస్య పోతుంది.

# చిన్నారుల్లో డిప్రెషన్



ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# మహిమాన్వితం.. శివగంగ ఆలయం



పద్మాకారంలో ఆలయం. కింద గం గమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాదుతేమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివ ృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆల యం దినదినాభివ ృద్ధి చెందుతూ..భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. ఈకోవెల 6తేదీ నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. - మహేశ్వరం

కాకతీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడేస్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తేశ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమ ృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్టకామేశ్వరుడు, శ్రీముకేశ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణికరి?కేశ్వరుడు, శ్రీమహానందీశ్వరుడు, శ్రీఅమరావతీశ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష'ంచారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

**చరిత్రకు నిలువుటద్దం గడికోట**

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చ్‌లతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అదుతేంగా నిర్మించారు.

**మహత్యం..త్రివ ృక్షం...:**

ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివ ృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవ ృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

**శివగంగకు దారి ఇలా..:**


ఆలయం హైదరాబాద్ నుంచి 25 కిలో మీటర్లు దూరంలో ఉంటుంది. ఫలక్‌నుమా, మిధాని, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ డిపోల నుంచి బస్సు సౌకర్యం ఉంది. జూబ్లీబస్ స్టేషన్ నుంచి మహేశ్వరానికి 253/ 90కె, చార్మినార్ నుంచి 253 ఎం, 253 కె, 253 టి, 253 హెచ్, సికింద్రాబాద్ నుంచి 8ఎ/ 253ఎం. జూబ్లీహిల్స్ నుంచి 253 ఎం, బస్సులు ఎక్కాలి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే వారు ఔటర్‌రింగ్ రోడ్డు మీది నుంచి తుక్కుగూడ వరకు వచ్చి శ్రీశైలం రహదారి మీదుగా మహేశ్వరం గేట్ కమాన్ నుంచి ఆలయానికి చేరుకోవచ్చు.

**ఆలయ చరిత్ర...**

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విషు? భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది. 1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.

# ఆహారంతో ఆరోగ్యం




ఆహారంలో ప్రోటీన్లు తక్కువగా ఉంటే ఆకలి ఎక్కువగా అవుతుంది. 20 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం చేసే వారితో పోలిస్తే 15 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం తీసుకునే వారు ఒక రోజులో 260 క్యాలరీలు ఎక్కువగా తీసుకుంటారు. 70 శాతం అదనపు క్యాలరీలు మనం రోజూ తినే చిరు తిండ్లతోనే సమకూరుతుంది. సంవత్సరం గడిచే సరికి సుమారు ఐదు నుంచి ఎనిమిది కిలోల బరువు కూడా పెరుగుతాము. దీన్ని నివారించాలంటే మాంసం, చేపలు, కోడిగుడ్ల వంటి ఆహారాన్ని సాధారణంగా తీసుకునే దాని కన్నా ఎక్కువగా తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్ల నిష్పత్తి తగ్గితే ఆకలి పెరుగుతుంది. తద్వారా ఇంకా తింటాం. దీంతో శరీరంలో కెలరీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆహారాన్ని స్వీకరించడంలో సమతుల్యత, వైవిధ్యం, మితంగా వ్యవహరించడం అనేవి ఆరోగ్యకరమైన అలవాటు. అలా అని ఒకేసారి తినేదాని కంటే అధికంగా పట్టించినా ఇబ్బందే. ఒక్కసారే ఎక్కువ మొత్తంలో తినేకంటే రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడమే ఆరోగ్యకరమని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ క్యాలరీలు పొందకుండా, ఒకే దానిని అతిగా స్వీకరించకుండా అనేక రకాలు ఆహార పదార్థాలను కొంచెంగా తీసుకోవడం మంచిది. పోషక పదార్థాలు అధికంగా ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోండి. ఈ లెక్కన మంచి ఆరోగ్యం కోసం వైవిధ్యమైన 30 నుంచి 35 రకాల పోషక పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆహారం కూడా అన్నింటినీ అందించదు. మీ దినసరి ఆహార ఎంపికలో పప్పు ధాన్యాలతో చేసిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు ఉండేలా చూసుకోవాలి.

దీని కోసం టైం టేబుల్‌ను తయారు చేసుకుని దాన్ని పాటించాలి. రోజు ఎన్ని కెలరీలను ఖర్చు చేయగలమో అంత మోతాదులోనే ఆహారం తీసుకోవాలి. ధాన్యాలు, పండ్లు, పప్పులు, కూరగాయలను అధికంగా తీసుకోండి. పచ్చి కూరగాయలు తీసుకుంటే పోషకాలు నేరుగా అందుతాయి. అన్నంలో, చపాతీల్లో కూర ఎక్కువ తినాలి. రోజు ఎంత తినాలి? అనే విషయంలో మన చేసే పని, ఎత్తు, ప్రస్తుత బరువు, వయస్సు, స్త్రీ, పురుషుడు ఇలా పలు లక్షణాలను అంచనా వేయాల్సి ఉంటుంది.

అధిక బరువు శరీరానికి చేటు చేస్తుంది. ఎత్తుకు సరిపోయేలా బరువు వుంటే చాలు. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోండి. మితాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ఆహారాన్ని తీసుకోవడంలోనూ సమయపాలన తప్పనిసరి.

## శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం



# రాష్ట్ర వ్యాప్త ఉపఎన్నికలలో వైకాపాదే విజయం

- 2024 అనంతరం తేదేపా తుడుచుపెట్టుకుపోవడం ఖాయం
- లోకేష్ మాట్లాడే తీరు సమాజానికి తలవంపులు
- జివిఎంసి ఉప ఎన్నికల ప్రచారంలో ఎంపీ విజయసాయి రెడ్డి



డాబాగార్డెన్స్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనరంజన పాలన ఫలితంగా రాష్ట్ర ప్రజలు ఆయనపై ఎనలేని అభిమానం చూపుతున్నారని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉప ఎన్నికలలో వైకాపా విజయం తథ్యమని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నం జివిఎంసి 31 వ వార్డు అల్లిపురంలో జరిగిన గడపగడపకీ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ, ఈ ఉప ఎన్నికల పలితాలే 2024లో జరుగు సాధారణ ఎన్నికల ఫలితాలకు నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. ఉప ఎన్నికలు జరుగు అన్ని స్థానాలతో పాటు కుప్పంలో కూడా వైకాపా విజయకేతనం ఎగరవేస్తుందని అన్నారు. టిడిపి భవిష్యత్ నేతగా చెప్పుకుంటున్న లోకేష్, తను వ్యవహరిస్తున్న అనాగరిక తీరు, వాడుతున్న అసభ్యపదజాలం సమాజానికి తరవంపులు తెచ్చేదిగా ఉందని గ్రహించాలని హితవు పలికారు.

ఎన్నికల ప్రచారంలో ప్రజలనుండి విశేష స్పందన గుర్తించామని గతంలో తేదేపా కు మద్దత్తుగా నిలిచిన వారు ఇప్పుడు స్వచ్ఛందంగా వైకాపాకు తోడుగా నిలుస్తున్నారని అన్నారు. కుప్పంలోనూ ఓడిపోతామన్న భయంతోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తేదేపా నాయకులకు కుప్పంకి తోడుకుపోయాడని అన్నారు. కుప్పంలో గెలుస్తామన్న నమ్మకం ఇటు చంద్రబాబులోను అటు లోకేష్ లోనూ లేదని అన్నారు. 2024 లో సాధారణ ఎన్నికల అనంతరం తేదేపా పార్టీ పూర్తిగా తుడుచుపెట్టుకుపోతుందని, ఆ పార్టీ వేరే పార్టీలో విలీనం చేయడంగానీ, లేక పార్టీకి నూతన నాయకుడు సారద్యం వహించడం గానీ జరుగుతుందని అన్నారు. జివిఎంసికి జరుగుతున్న ఉప ఎన్నికలలో రెండు వార్డుల లోనూ విజయం తమదేనని అన్నారు. 31 వ వార్డులో గతంలో తెదేపా అభ్యర్థి గెలుపొందారని, ఇప్పుడు జరుగుతున్న ఉప ఎన్నికలలో వైకాపా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సానుభూతి ముఖ్యం కాదని, ప్రజలకు ఎవరు మేలు చేస్తారు, ప్రజా ప్రయోజనాలను ఎవరు కాపాడతారు, అభివృద్ధిని ఎవరు చూపిస్తారు అన్న విషయాల్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు తీర్పు చెబుతారని అన్నారు. గతంలో చనిపోయిన వారి కుటుంభ సభ్యులపై పోటీచేసి గెలుపొందిన సందర్భాలు చాలా ఉన్నాయని గుర్తుచేశారు. చనిపోయిన వ్యక్తి మహానుభావుడైతే తప్ప ప్రజలు సానుభూతికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వరని అన్నారు. 31 వ వార్డు అభ్యర్థి బిపిన్ కుమార్ జైన్ విషయంలో ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని. అనుమానం ఉన్నవారు రికార్డులను పరిశీలించుకోవచ్చని, నేరుగా ఎన్నికల సంఘానికి పిర్యాదు చేసుకోవచ్చుని అన్నారు. బిపిన్ కుమార్ జైన్ ను గడువు ముందుగానే తమ పార్టీ తరుపు అభ్యర్థిగా ప్రకటించామని, ఇది పూర్తి పారదర్శకంగా జరిగిన వ్యవహారమని, దీనిపై అనవసర రాద్ధాంతం చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## బక్కన్నపాలెం రామాలయంలో కోదండరాముని విగ్రహ పునఃప్రతిష్ఠ



మధురవాడ : మహా విశాఖ విశాఖ 6 వార్డు పరిధి బక్కన్నపాలెం గ్రామంలోనీ రామాలయంలో కోదండరాముని విగ్రహ పునఃప్రతిష్ఠ అంగరంగ వైభవంగా ఆలయ కమిటి నిర్వహించారు, గత మూడు రోజుల నుంచి వివిధ రకాల అభిషేకాలు ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించి శనివారం కోదండ సీతారామ లక్ష్మణ మరియు ఆంజనేయ స్వామి వార్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్, విశాఖ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ చీఫ్ విప్ 6 వార్డు కార్పొరేటర్ డాక్టర్ లక్ష్మీ ప్రియాంక ముఖ్య అతిథులుగా హాజరై సీతాసమేత కోదండరాముని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఆదర్శమైన శ్రీరాముని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 5,7 వార్డుల కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్ల మంగమ్మ, పోతిన హనుమంతరావు, పోతిన మూర్తి బాబు, పోతిన వెంకట రామారావు,పోతిన శ్రీనివాసరావు, పోతన శివ, జి వి ఆర్, వాండ్రాసి అప్పలనాయుడు,పోతిన రాము, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్కు లేకపోతే ఓటు వేయనియ్యవద్దు : ఎన్నికల కమిషనర్



విజయవాడ: ఓటర్లను మాస్కు లేకుండా పోలింగ్ స్టేషన్‌లో ఓటు వెయ్యడానికి అనుమతించద్దని అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఆదేశించారు. రాష్ట్రంలో ఆదివారం జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులతో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో మిగిలిపోయిన గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు నిర్వహిస్తున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన కోవిడ్ నిబంధనలపై అధికారులకు నీలం సాహ్నిమార్గదర్శకాలు ఇచ్చారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు గుమిగూడకూడదన్నారు. కౌంటింగ్ సమయంలో కూడా కోవిడ్ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. పోలింగ్‌కు ఒకరోజు ముందే పోలింగ్ స్టేషన్‌ను సానిటైజ్ చెయ్యాలని సూచించారు. పోల్, కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒకరు మాస్కు, సానిటైజరు ఉపయోగించాలన్నారు. కేంద్ర హెూం శాఖ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కోవిడ్ -19 నిబంధనలను పాటించాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ నిర్వహించే అధికారుల మధ్య భౌతిక దూరం పాటిస్తూ పోలింగ్ నిర్వహించాలని ఆమె ఆదేశించారు.

## జీవోలు రద్దు చేస్తేనే విద్యార్థుల ఆందోళనకు ఫలితం



అమరావతి: ఎయిడెడ్ విద్యాసంస్థల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన నాలుగు జీవోలను రద్దు చేస్తేనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేస్తున్న ఆందోళనకు ఫలితం ఉంటుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. "తమ బిడ్డలు చదువుతున్న విద్యా సంస్థలను ఎప్పటిలాగే కొనసాగించాలని, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా ఆ విద్యాసంస్థల నిర్వహణ సాగేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. అనంతపురం, కాకినాడ, విజయవాడ, విశాఖపట్నం.. ఇలా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో విద్యార్థులు రోడ్డు మీదకు వచ్చి ప్రభుత్వ నిర్ణయం వల్ల తాము చదివే కాలేజీలు, స్కూళ్లు ప్రైవేటు విధానంలోకి వెళ్తే ఫీజులు భరించలేమని చెబుతున్నారు. విద్యార్థుల ఆందోళనకు తలొగ్గినట్టు కనిపించిన ప్రభుత్వం మెమో ద్వారా ఎయిడెడ్ విద్యాసంస్థలకు ఆప్షన్లు ఇచ్చామని ప్రకటన చేసినా అందులో మతలబులే కనిపిస్తున్నాయి. ఆప్షన్ల పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ఎయిడ్‌డె విద్యాసంస్థల నిర్వాహకులకు ఇచ్చిన వాటిలో మొదటి రెండింటినీ బలంగా ప్రభుత్వం చెబుతోందంటే కచ్చితంగా ప్రభుత్వ నాలుగు జీవోల ద్వారా తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉందని అర్థమవుతోంది. నాలుగు మార్గాలు చెప్పాం... విద్యాసంస్థల నిర్వాహకులు ఏదో ఒకటి ఎంచుకుంటారు అంటూ విద్యాశాఖ తన బాధ్యత నుంచి తప్పించుకోకూడదు. ఎప్పటిలాగే ఎయిడెడ్ విద్యాసంస్థలు కొనసాగాలంటే జీవో 42, 50, 51, 19లను పూర్తిగా రద్దు చేయాలి.

1982 నాటి విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా ఉన్న ఈ జీవోలను రద్దు చేయడంతో పాటు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కొనసాగించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.

## 31, 61వ వార్డుల ఉప ఎన్నికలకు సర్వం సిద్ధం

- జివిఎంసి కమిషనర్ డాక్టర్. జి. లక్ష్మీశ





విశాఖపట్నం :- ఈ నెల 15వ తేదీన జరిగే మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఉప ఎన్నికల ఏర్పాట్లను కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పరిశీలించారు. శనివారం ఆయన 31వ వార్డు లోని పోలింగ్ కేంద్రాలను కౌంటింగ్ జరిగే స్ట్రాంగ్ రూమ్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వయో వృద్ధులు, వివిధ ప్రతిభావంతులకు సంబంధించిన ఏర్పాట్లను చేశారా లేదా అని పరిశీలించారు. 31, 61వ వార్డుల ఓటర్లు తమ ఓటు హక్కును సవ్యంగా వినియోగించుకొనుటకు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ఉన్న బ్యాలెట్ బాక్సులు భద్రపరచు స్ట్రాంగ్ రూములను, ఎన్నికల లెక్కింపు కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. కావున ఎన్నికలు జరిగే వార్డులలోని ఓటర్లు ఈ నెల 15వ తేదీన తమ ఓటు హక్కును కోవిడ్ నియమ నిబంధనలు పాటిస్తూ వినియోగించుకోవాల్సినగా తెలియజేశారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణంరాజు, అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ బి.వి.రమణ, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్తగా 156 కరోనా కేసులు

అమరావతి: రాష్ట్రంలోని కరోనా పరిస్థితులపై వైద్యాధికారులు ప్రకటన విడుదల చేశారు. ఏపీలో కొత్తగా 156 కరోనా కేసులు నమోదయ్యాయి. తాజాగా కరోనాతో ఒకరు మృతి చెందారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 20,69,770 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. మొత్తం 14,412 మరణాలు సంభవించాయి. కరోనా నుంచి 20,52,230 మంది రికవరీ చెందారు.

## గృహ హక్కు డేటా వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టరు డా. ఏ. మల్లికార్జున




విశాఖపట్నం : జిల్లాలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం డేటాను వేగంగా అప్ లోడ్ చేయాలని, సర్వే వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. ఆయన జిల్లాలోని తశీల్దార్లు, ఎంపిడివోలు, హౌసింగ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియోకాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ లబ్దిదార్లకు పథకం పై పూర్తి అవగాహన కల్పిస్తూ ఒన్ టైమ్ సెటిల్ మెంట్ గురించి వివరించాలన్నారు. సమస్యలేమైనా వుంటే వెంటనే పై అధికార్లకు తెలియజేయా లన్నారు. లక్ష్యాల పై నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. అధికార్లు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జె.సి. హౌసింగ్ కల్పనాకుమారి, గృహనిర్మాణ శాఖ పి.డి. శ్రీనివాసరావు డి.ఆర్.డి.ఏ. పి.డి. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఒక్క రైతు నష్టపోవద్దు



అమరావతి: ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా పంట నష్టంపై అంచనా వేయాలని అధికారులను మంత్రి కన్నబాబు అదేశించారు. వర్షాల కారణంగా వాటిల్లిన పంట నష్టాల పై వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి కన్నబాబు సమీక్ష నిర్వహించారు. పంట నష్టం అంచనాలను తక్షణమే సిద్ధం చెయ్యాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అత్యధికంగా ఈస్ట్, వెస్ట్, కడప జిలాల్లో వరి పంట నష్టం జరిగిందన్నారు.

కడప జిల్లాలో రబీ శనగ పంట, నెల్లూరు జిల్లాలో వరి నారుమడులు దెబ్బతిన్నాయని అధికారులు వివరించారు. ఈ క్రాప్ ద్వారా దెబ్బతిన్న రైతులను గుర్తించి సహాయం అందేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ముంపునీరు దిగి పోగానే ఎన్యుమరేషన్ బృందాలను రంగంలోకి దింపి పంట నష్టంపై అంచనా వేయాలని అదేశించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com